నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
బుధవారం | ఏప్రిల్ 02, 2025 | www.navatelangana.com

ముమ్మరంగా.. స్టీల్ తొలగింపు పనులు

- కొనసాగుతున్న కన్వేయర్ బెల్ట్ పునరుద్ధరణ పనులు
- ఎస్ ఎల్ బీ సీ, టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఎస్‌ఎల్‌బీసీ, టన్నెల్ ఆఫీస్ వద్ద సొరంగం ప్రమాద ప్రదేశంలో సహాయక చర్యలు చేపడుతున్న సహా యక బృందాల ఉన్నత అధికారులతో ప్రత్యేక అధి కారి శివశంకర్ లోతేటి మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. సొరంగంలో జరుగుతున్న సహాయక చర్యలపై, సహాయక బృందాలు చేపడు తున్న పనులపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ ఎల్ బీ సీ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి, మాట్లాడుతూ ఎస్ ఎల్ బీ సీ టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యలకు ఆటంకంగా ఉన్న స్టీలు, , ఇనుము పదార్థాలను నిర్విరామంగా టన్నెల్ బయటకు తరలిస్తున్నట్లు వివరించారు. టీబీఎం చివరి భాగాలను కత్తిరించి మట్టి తవ్వకాలు చేపట్టినట్లు, సహాయక పనులకు అడ్డంకిగా ఉన్న టీబీఎం భాగాలను బయటకు తరలి స్తున్నట్లు తెలి పారు. ఊట నీటిని బయటకు తరలించే ప్రక్రియ కొనసా గిస్తున్నట్లు వివరి ంచారు. కేంద్ర రాష్ట్ర సహాయక బృందాలు సమన్వయంతో సహాయక చర్యలను వేగవంతం చేస్తున్నట్లు, కన్వేయర్ బెల్టు పునరుద్ధరణ పనులు పూర్తిస్థాయిలో కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా అద నపు కలెక్టర్ లోకల్ బాడీస్ దేవ సహాయం, ఆర్మీ అధికారులు వికాస్ సింగ్, విజయ్‌కుమార్, సింగరేణి అధికారి మాధవరావు, ఎన్డీఆర్ఎఫ్ అధికారులు మన్మోహన్ యాదవ్, సత్యనారాయణ, ఎస్డీఆర్ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, హైడ్రా అధికారి జయ ప్రకాష్, దక్షిణ మధ్య రైల్వే అధికారి నేత చంద్ర, రవీంద్ర నాథ్, ర్యాట్ హెూల్ మైనర్స్ ప్రతినిధి ఫిరోజ్ ఖురేషి,కేరళ కడవర్ డాగ్స్ ప్రతినిధి, ప్రభాత్, జేపీ కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఆర్‌ఎస్ గడువు పొడగించండి

- సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు జగపతిరావు, నస్కంటి నాగభూషణం



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

సోమవారం తో ముగిసిపోయిన ఎల్‌ఆర్ఎస్ గడువును మరో నెలరోజులు పొడిగించాలని సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు జగపతిరావు, నస్కంటి నాగభూషణం లు విజ్ఞప్తి చేశారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మహేశ్వర్ రెడ్డికి విన్నతీ పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.వేలాది దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, అనేక మంది దూర ప్రాంతాల్లో ఉండడం,మరికొందరు అందుబాటులో లేక పోవడం, పండుగలు,సెలవులు రావడంతో తమ దరఖాస్తులను పరిష్కరించుకో లేకపోయారని తెలిపారు. ఎల్ఆర్ఎస్ గడువును 25 శాతం రాయితీ తో ఏప్రిల్ 30 వరకు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా వెంచర్లు చేస్తున్న బిల్డర్స్ సంబంధిత గ్రామ పంచాయతీ, మున్సిపల్ కార్యాలయం, ఆయా డెవల ప్మెంట్ అథారిటీల నుంచి అనుమతి తీసుకోకుండానే ప్లాట్లు చేస్తున్నారని, ఆ వెంచర్లలో 10 శాతం ఖాళీ స్థలాన్ని వదిలిపెట్టి, ప్లాట్లు చేయాల్సి ఉండగా, రియ ల్ ఎస్టేట్ వ్యాపారులు అలా చేయడంలేదని ఆరోపించారు. ఇప్పుడు ఆ 10 శాతం ఖాళీ స్థలాల ఖరీదును ప్లాట్ల యజమానులే భరించాలనడం సరి కాదని, వెంచర్లు చేసిన వ్యాపారస్థుల నుండే ఆ రుసుం వసూలు చేయాలని సూచిం చారు. కార్యక్రమంలో అనంతరెడ్డి, అహ్మమద్, రాజసింహుడు పాల్గొన్నారు.

సన్నబియ్యం పంపిణీ



నవతెలంగాణ - బాలానగర్


తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పేదప్రజలకు రేషన్ షాపుల ద్వారా ఒక్కొక్కరికీ ఆరు కిలోల చొప్పున సన్నబియ్యాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్‌రెడ్డి పంపిణీ చేయగా మంగళవారం నుంచి అన్ని రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం సరఫరా చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం పరిధిలోని బాలానగర్ మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి గుట్ట శంకర్ నాయక్, గుమ్మల్ల వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం గతంలో రేషన్ షాపుల ద్వారా దొడ్డు బియ్యాన్ని సరఫరా చేసేవారని, కాంగ్రెస్ ప్రభుత్వం పేదప్రజల కోసం రేషన్‌షాపుల ద్వారా సన్నబియ్యం అందజేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యాన్ని సరఫరా చేసిందని అన్నారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రేషన్ షాపులలో బియ్యంతో పాటు తొమ్మిది వస్తువులను పంపిణీ చేసేవారని, ప్రస్తుతం ఆ తొమ్మిది వస్తువులను రేషన్ షాపు ద్వారా పంపిణీ చేయాలని స్థానిక ప్రజలు కోరారు.

నేడు ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమావేశం

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సర్వసభ్య సమావేశం బుధవారం స్థానిక పారిశ్రామిక వాడలోని ఫోరం కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఆర్టీసీ రిటైర్డ్ ఎంప్లాయిస్ ఫోరం అధ్యక్షుడు ఎ.రాజసింహుడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న ఇట్టి సమావేశానికి ఉమ్మడి జిల్లా ఆర్టీసీ రీజనల్ మేనేజర్ సంతోష్ కుమార్, సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు జగపతి రావు తదితరులు పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

చలివేంద్రం ప్రారంభం



నవాబ్‌పేట : మండలంలోని కొల్లూరు గ్రామంలో బస్టాండ్ చౌరస్తాలో కొల్లూరు గ్రామానికి చెందిన డప్పు కృష్ణ గత 12 సంవత్సరాల క్రితం అనారోగ్యంతో చనిపోయిన సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు డప్పు కృష్ణ స్మారక చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు కలిసి ప్రారంభించి డప్పు కృష్ణ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. వేసవికాలం సందర్భంగా ప్రజలు దాహార్తి తీర్చాచడానికి చలివేంద్రం ప్రారంభం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డప్పు కృష్ణ కుటుంబ సభ్యులు రాములు గ్రామస్తులు కృష్ణయ్య గౌడ్ రాజన్న. గౌరయ్య భగవాన్ నాయక్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

త్వరలో పూర్తిస్థాయిలో నీటి సరఫరా చేస్తాం

- మిషన్ భగిరథ అధికారి



నవతెలంగాణ - రాజోలి

రాజోలి మండలలోని మాన్‌దొడ్డి గ్రామానికి పూర్తిస్థాయిలో తాగునీరందిస్తామని మిషన్ భగీరథ అధికారి తెలిపారు. సోమవారం నవ తెలంగాణ దినపత్రికలో తాగు నీటికి కటకట అనే వార్త ప్రచురితం కావడంతో మిషన్ భగీ రథ అధికా రులు స్పందించారు. ఈ సందర్భంగా మిషన్ భగీ రథ అధికారి మంగళవారం ఆ గ్రామానికి చేరుకొని మా ట్లాడుతూ మాన్‌దొడ్డి గ్రామంలో 11వ వార్డులో గత ఆరు నెలల నుంచి సరైన పరిమితుల్లో నీరందక అక్కడి ప్రజలు అవస్థలు పడు తున్న విషయం వాస్తమేనని అన్నారు. అతిత్వరలో తాగునీటిని పుష్కలంగా అందించేందుకు ప్రయత్నం చేస్తామని మాన్‌దొడ్డి గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. దీంతో మాన్‌దొడ్డి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

వారబందీ, తైబందీ..రైతుల రందీ

- డెడ్‌స్టోరేజీకి పడిపోయిన జూరాల నీటిమట్టం నుంచి నిలిచిన సాగునీరు
- 8 టీఎంసీల నీరు15 రోజులు విడుదల చేస్తేనే పంటచేతికి
- ఎండనున్న రెండు లక్షల ఎకరాలు
- తాగుకు తప్పాసాగునీరు లేదంటున్న నీటిపారుదల శాఖ
- చివరి ఆయకట్టుకు అందని నీరు
- ఆందోళనలో అన్నదాతలు
- ఎండిన పంటలకు ప్రభుత్వమే బాద్యత వహించాలి

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

జూరాల, కోయిల్‌సాగర్, శ్రీశైలం నీటిమట్టాలు డెడ్‌స్టోరేజీకి పడిపోయాయి. తాగునీటికి తప్పా సాగునీటిని వదలలేమని నీటిపారుదల శాఖ చెబుతోంది. వారబందీ, తైబందీ అమలు చేస్తూ... రైతల్లో రంధీని కల్గిస్తున్నారు. మరో 15 రోజులు సాగునీటిని వదలితేనే పంటలు చేతికి వస్తాయి. తెలంగాణ ప్రభుత్వం కర్ణాటకతో ఒప్పించి 8 టీఎంసీలు విడుదల చేయిస్తే తప్పా పంటలు చేతికి వచ్చే అవకాశాలు లేవు. బోరుబావులు, చెరువుల పరిధిలో ఉండే పంటలు తప్పా మిగితా పంటలు ఎండిపోయే అవకాశాలున్నాయి. తాగునీటిని తప్పా వ్యవసాయ పంటలకు సాగునీటిని వదలలేమని సాగునీటి అధికారులు చెబుతున్నారు. ఎండిన పంటలకు ప్రభుత్వం బాధ్యత వహించాలని, నీటిని విడదల చేయిం చకపోతే ఎండిన పంటలకు పరిహారం ప్రభుత్వం చెల్లించాలని రైతు సంఘాలు కోరుతున్నాయి. జూరాల పూర్తి స్థాయి నీటిమట్టం 1045 పీట్లు 9.66 టీఎంసీల నీటినిల్వ ఉండాలి. ప్రస్తుతం 3.69 టీఎంసీల నీరు ఉంది. శ్రీశైలం 885 పీట్లు కాగా తాజాగా 210 పీట్ల నీళ్ల ఉన్నాయి.46.36 పీట్ల నీళ్ల ఉన్నాయి. కోయిల్‌సాగర్‌లో సైతం నీటిమట్టాలు ఘననీయంగా పడిపోయాయి. పూర్తి సామర్థ్యం 2.276 టీఎంసీలు కాగా ఇప్పుడు 0.50 మీటర్లకు పడిపోయింది. ఈ మూడు ప్రాజెక్టుల పరిధిలో సాగు చేసిన వరి, వేరుశనగ, మక్క పంటలు ఎండిపోయేదశకు చేరుకున్నాయి. రిజర్వాయర్లలో నీటి లభ్యత ఆదారంగా సాగు చేసిన పంటలు కళ్లముందే ఎండిపోతుంటే రైతులు విల విలలాడుతున్నారు. జూ రాల కుడి ఎడమ కాల్వల నుంచి సాగునీరు పూర్తిగా ఆగిపోయింది రిజర్వా యర్‌లో నీరు క్రమంగా అడుగంటడంతో ఈ పరిస్థితులు దాపురించాయి.



వారబందీ.. తైబందీ..

రిజర్వాయర్లలో నీటిమట్టాలు పడిపోవడంతో పంట పొలాలకు సాగునీటికి నిబంధనలు పెడుతున్నారు. తైబందీ పేరుతో లక్ష ఎకరాల సాగు భూమి ఉంటే కేవలం 30 వేల ఎకరాలకు మాత్రమే సాగునీటిని వదలుతున్నారు. మరి కొన్ని పంట పొలాలకు అయితే వార బందీ పెడుతున్నారు. వారం రోజులు నీటిని వదలితే మిగితా వారం రోజులు నీటిని నిలిపేస్తున్నారు. తాజాగా ఈరెండు కాదని పంట పొలాలకు నీటిని వదలలేమని అధికారలు చేతులు ఎత్తేస్తున్నారు. జూరాల, శ్రీశైలం నుండి వచ్చే నీటిని నిలిపేశారు. వారం రోజుల క్రితమే కోయిల్‌సాగర్ నీటిని ఆపారు. దీంతో అనేక చోట్ల పంట పొలాలు ఎండిపోతున్నాయి. వనపర్తి జిల్లా కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న పెద్దగుడెం తండా పరిధిలో సాగు చేసిన 500 ఎకరాల వరి పంట పూర్తి ఎండిపోయింది. వనపర్తి జిల్లా జూరాల చివరి ఆయకట్టు అయిన చిన్నంబావి పరిధిలో సుమారు 25వేల ఎకరాలు ఎండుదశకు చేరాయి. మధనాపూర్ గ్రామంలోనూ వరిపంట ఎండుతోంది. వీపన గండ్ల, గోపల్‌దిన్నె, రంగవరం పరిధిలోనూ.. పంటలు ఎండుతున్నాయి. గద్వాల జిల్లా పరిధిలోని రేకులపల్లి, కొత్తపల్లి, నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలం రంగాపూర్ పరిధిలో 1250 ఎకరాలు మరో వారం రోజుల్లో ఎండిపోయే అవకా శాలు ఉన్నాయి.లింగాల , బల్మూరు, అచ్చంపేట, ఉప్పునుంతల మండలాల పరిధిలో 1000 ఎకరాలు ఎండుదశకు చేరుకున్నది. జాజాల, పోతారెడ్డిపల్లి, అన్నారం. వంగూరు తధితర గ్రామాలలో వరిసాగు ప్రశ్నార్థకంగా మారింది. గద్వాల జిల్లా పరిధిలోని రేకులపల్లి, కొత్తపల్లి మండలాల పరిధిలో 1120 ఎక రాలు ఎండుతోంది. కోయిల్‌సాగర్ పరిధిలో ఉండే 35వేల ఎకరాలపై నీలినీడలు కమ్ముకున్నాయి. మరో 15 రోజులు సాగునీరు రాకుంటే వరి పంటలు 100 శాతం దెబ్బతినే అవకాశాలు ఉన్నాయి. ఉమ్మడి జిల్లాలో వరిపంటకు సాగునీరు రాకపోతే దాదాపు రెండు లక్షల ఎకరాలు దెబ్బతినే అవకాశాలు ఉన్నాయి. ప్రాథమిక అంచానా ప్రకారం మరో 8 టీఎంసీలు అవసరం ఉంటుంది. తెలంగాణ ప్రభుత్వం కార్నటకతో మాట్లాడితే 8 టీఎంసీలు తెస్తే... ఉమ్మడి పాలమూరులో రెండు లక్షల ఎకరాలకు సాగునీరు తాగునీటికి సమస్య లేకుండా ఉంటుంది. ఉప్పటికైనా ప్రభుత్వం స్పందించి సాగునీటి విడదలకు కృషి చేయాలని రైతు సంఘాలు కోరుతున్నాయి.

ఉమ్మడి జిల్లాలో సాగు ఇలా ..

ఉమ్మడి జిల్లాలో యాసంగి సాగు పెరిగింది. మహబూబ్‌నగర్ జిల్లాలో 144, 749 ఎకరాలు సాగయ్యంది. గతేడాదికంటే ఈసారి 190,44 ఎకరాలు పెరిగింది. నారాయణపేట జిల్లా పరిధిలో 141,067 ఎకరాలు సాగయ్యింది. గతం కంటే ఇది 14, 687 ఎకరాలు ఎక్కువ. నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలో 243, 162 ఎకరాలు సాగయ్యింది. పోయిన సారి కంటే ఈసారి 69,570 ఎకరాలు అధికం. వనపర్తి జిల్లా పరిధిలో 124,532 ఎకరాలు సాగు కాగా గతం కంటే 64,829 ఎకరాలు అధికం. గద్వాల జిల్లాలో 107,871 ఎకరాలు సాగు చేయగా పోయినేడు కంటే ఈ సారి 28,735 ఎకరాలు అధికంగా సాగు చేశారు.

పంటలు ఎండిపోయాయి..



తమ పంటలు పూర్తిగా ఎండిపోయాయి. ఎకరాకు రూ.30 వేల ఖర్చు అయ్యింది. పంట చేతికి వచ్చే ముందు ఎండిపోవడంతో అప్పుల్లో కూరుక పోయాం. ప్రభుత్వం ఆదుకోవాలి. లేనిచో తిరిగి పట్నం పోవల్సి వస్తోంది. అధికా రులు వస్తుండ్రు, పోతుండ్రు తమకు భరోసా ఇవ్వడం లేదు.

- బూక్యానాయక్, పెద్దగుడెం తండా,వనపర్తి జిల్లా

నీటిని వదలాలి...



నీటి కొరతను దృష్టిలో పెట్టుకొని రైతులను చైతన్యం చేసి సాగు చేయకుండా ఆపాలి ఒకవేల సాగు చేస్తే... పంటకు నీటిని వదలాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది. ఇప్పటికైనా కర్నాటక ప్రభు త్వంతో మాట్లాడి 8 టీఎంసీల నీటిని వదలేలా చర్యలు తీసు కోవాలి. మరో 15 రోజులు నీరు రాకుంటే పంటలు ఎండి పోయే ప్రమాధం ఉంది. తక్షణం ప్రభుత్వం చొరవ చూపి సాగునీటిని వదలేలా చర్యలు తీసుకోవాలి. లేనిచో రైతుల ఆగ్ర హానికి గురికాక తప్పదు.

- ఎండీ జబ్బార్, రైతు సంఘం నాయకులు.

కర్నాకట నుంచి నీరు రావడం లేదు...

గత ఏడాది మాదిరిగా సాగునీటి సమస్య రాకుండా కర్నాటక నుంచి వస్తాయని అనుకున్నాం. ఈ సారి కర్నాటకలో యాసంగి సాగుకు వదలే నీరు మనకు రావడం లేదు. దీంతో జూరాలకు నీటి సమస్య ఏర్పడింది. ముఖ్యంగా ఇప్పటికే తాగునీటి కోసం నిల్వ చేసిన నీటిని సైతం 0.5టీఎంసీలను వాడాం. ఇక ఏమాత్రం నీటి నిల్వ లేదు. అందుకే జూరాల నుంచి నీరు నిలిచి పోయింది.

- సత్యశీలారెడ్డి, సూపరింటెండెంట్,ఇరిగేషన్ ఇంజినీరింగ్‌సర్కిల్ పెబ్బేర్

దోషులను కఠినంగా శిక్షించాలి : ప్రజాసంఘాలు

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

నాగర్ కర్నూల్ జిల్లా కోరుకొండ పేట లో మహిళా అత్యాచార దోషులను కఠినంగా ఉంచాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో అంబే ద్కర్ చౌరస్తాలో నిరసన ప్రదర్శన చేశారు. ఊరు కొండ పేట ఆంజనేయ స్వామి దేవాలయంలో మహి ళపై జరిగిన అత్యాచార దోషులను కఠినంగా శిక్షిం చాలని డిమాండ్ చేస్తూ ప్లే కార్డులతో నిరసన తెలు పుతూ, పెద్ద పెట్టున మహిళలకు రక్షణ కల్పిం చాలని, భేటీ బచావో బేటి పడావో అనే నినాదాలు చేశారు. సీఐటీయూ , భవన నిర్మాణ కార్మిక సంఘం ,అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ,తెలంగాణ ఉద్యమకారుల సంఘం, ఆవాజ్, వ్యవ సాయ కార్మిక సంఘం, ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, ఆధ్వర్యంలో ఈ నిరసన జరిగింది . ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్ మాట్లా డుతూ అత్యాచార దోషులను కఠినంగా శిక్షించాలని ,ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ,మూడు నెలల్లోనే దోషులకు శిక్ష పడాలని ఆయన డిమాండ్ చేశారు. ఐద్వా జిల్లా నాయకురాలు వి. పద్మ మాట్లా డుతూ రోజురోజుకు మహిళలపై దాడులు దౌర్జ న్యాలు అత్యాచారాలు నిత్యకృత్యంగా మారాయని, ఊరుకొండ పేటలో జరిగిన ఘటన సభ్య సమాజం తలదించుకునే మాదిరిగా ఉందని తీవ్రంగా ఖండిం చారు. దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు . తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా నాయకులు గడ్డమీది గోపాల్ మాట్లాడుతూ మహిళ లపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని, ఈ ఘటన సమాజాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందని, ఈ ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని డిమా ండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్య దర్శి కడియాల మోహన్ మాట్లాడుతూ దేవాలయ కమిటీ సభ్యులు కూడా ఇందులో దోషులుగా ఉన్నారని, దీనికి ప్రత్యక్ష బాధ్యత వహించి న వారి పైన కూడా కేసు నమోదు చేయాలని, దేవా ల యంలో రక్షణ బాధ్యతలు చేపట్టాలని డిమాండ్ చే శారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వర్దగాలన్న, పట్టణ నాయకులు వరద లక్ష్మయ్య లు మాట్లాడుతూ శ్రామిక మహిళలు పైన చిన్న పిల్లలు మొదలుకొని పండు ముసలి వరకు అత్యాచారాల ఘటనలు జరుగుతున్నాయని ఈ ఘటనలకు బాధ్యులైన వారిని కఠినాతి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆవాజ్ సంగం నాయకులు సయ్యద్ గౌస్ , కమరలీ లు మాట్లా డుతూ మహిళలకు రక్షణ కల్పించాలని , మహిళల పై జరిగే దాడులు దౌర్జన్యాలు అత్యా చారాలను తీవ్రంగా ఖండించారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ ఈ ఘటన సభ్య సమాజాన్ని తలదించుకోవడమే కాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత గ్రామానికి దగ్గరగా ఈ ఘటన జరిగిందని, దీనిపై పూర్తిస్థా యిలో విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించడంతోపాటు, మళ్లీమళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని కోరారు. డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు ఆనందు, ఎస్ ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు భరత్, ఐద్వా జిల్లా నాయకురాలు జ్యోతి, సుశీల, సీఐటీయూ పట్టణ నాయకులు రాజ్ కుమార్, ఈశ్వర్, గౌలి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

5 నుంచి గౌస్‌పాషా అతం షర్ఫీ ఫాతేహా



మహబూబ్ నగర్ : జిల్లా కేంద్రం బాదేషా బౌలీలోగల షామహ్మద్ గౌస్ పాషా ఖాద్రీ అతం షర్ఫీ 4వ ఫాతేహా కార్యక్రమాలు ఈ నెల 5 నుంచి 8వ తేదీ వరకు వరకు నిర్వహిస్తున్నట్లు నిర్వాహక ప్రతినిధి డాక్టర్ మహ్మద్ గయాజ్ పాషా ఖాద్రీ తెలిపారు. మంగళవారం బర్హానే బాదేశా దర్గా ఆవరణలో కార్యక్రమ పోస్టర్ ను పలువురు మతపెద్దలు ఆవిష్కరించారు. 5న గుస్లే షరీఫ్, ముసాయిరా, 6న మగ్ రిబ్ అనంతరం గంథోత్సవం, ఖవాలీ, 7న దీపారాధన, 8న ఖత్మే ఖురాన్ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పలువురు ధార్మిక, మతపెద్దలు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మౌలానా మోహ సిన్ పాషా ఖాద్రీ, వారీస్ పాషా ఖాద్రీ, జహంగీర్ పాషా ఖాద్రీ, సాబర్ జుబేది, ఇబ్రాహీం షర్ఫీ, నసీర్ షర్ఫీ, బాబా షర్ఫీ తదితరులు పాల్గొన్నారు.

యూనివర్సిటీ భూములను కాపాడాలి

- హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీల భూముల జోలికొస్తే ఉద్యమాలు
- ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్రంలో మరో బుల్డోజర్‌ల ప్రభుత్వం నడుస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడాలంటూ మహ బూబ్ నగర్ జిల్లా కేంద్రంలో భగత్ సింగ్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసి ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తుంటే పోలీసులు అక్ర మంగా అరెస్టులు చేస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం హైదరాబాద్ సెంట్రల్ యూ నివర్సిటీలో బుల్డోజరులను పెట్టి మూగజీవాల ప్రాణాలు తీస్తు న్నారని అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూని వర్సిటీ విద్యార్థులు గత వారం రోజు ల నుంచి యూనివర్సిటీ భూములను వేలం వేయవద్దు అని ఉద్యమాలు చేస్తూ ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా ర్థులపై అక్రమంగా లాఠీచార్జిలు చేయిస్తూ అరెస్టులు



చేస్తున్నారన్నారు. కార్పొరేట్ ప్రైవేటు వ్యక్తులకు యూనివర్సిటీ భూములను కట్టబెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందన్నారు. విద్యార్థులు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో దొరల రాజ్యం నడుస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచింపజేసి యూనివర్సిటీ విద్యార్థులకు క్షమాపణలు చెప్పి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీల భూముల జోలికి మేము వెళ్లమని బహిరంగంగా ప్రెస్ మీట్ పెట్టి చెప్పా లన్నారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా మరో విద్యార్థి ఉద్య మాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నందు , ఈశ్వర్, సాయి 50 మంది కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - మహమ్మదాబాద్

హెచ్‌సీయూ భూముల అమ్మకం నిర్ణయాన్ని రాష్ట ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ఎస్ఎఫ్ఐ మహమ్మదాబాద్ మండలం కార్యదర్శి మధుసూదన్ రెడ్డి అన్నారు. హెచ్ సీయూ లో జరుగుతున్న భూములను అమ్మే కుట్రను ఎస్ఎఫ్ఐ ఖండించడంతోపాటు నిరసనలో భాగంగా మండల ఎస్ ఎఫ్ఐ నాయకులను ఎస్ఎఫ్ఐ జూలపల్లి గ్రామంలో నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని అన్నారు. హెచ్ సీయూ400 ఎకరాల భూమి అమ్మకంపై ప్రభుత్వం ఆలోచించాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు.



అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ - నవాబ్‌పేట

మండలంలోని ఇప్పటూర్ గ్రామంలో రూ.8 లక్షల అంచనాలతో అంతర్గత డ్రైనేజీ కాలువలను డీసీసీ మాజీ అధికార ప్రతినిధి ధుశ్యంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్దే దేశాభివృద్ధి అనే నినాదంతో నిధులు కేటాయించి అభివృద్ధి పథంలో ముందుకుసాగుతుందని అన్నారు . గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే వాటిని పరిష్కరించడానికి ఎంఎల్ఏ దృష్టికి తీసుకెళ్లి పరిష్కస్తానని తెలిపారు. సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించి లబ్దిదా రులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకులు సురేష్, మాదవులు , రవికిరణ్ , నర్సిములు, శివ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- డీసీసీ మాజీ అధికార ప్రతినిధి ధుశ్యంత్ రెడ్డి



నవతెలంగాణ - నవాబ్‌పేట

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసమే పని చేస్తుందని డీసీసీ మాజీ అధికార ప్రతినిధి ధుశ్య ంత్ రెడ్డి అన్నారు. మంగళ వారం మండలంలోని కావూరు, ఇప్పటూర్, చెన్నారెడ్డి పల్లి, కారు కొండ రుద్రారం కాకర్ల పహాడ్ సిద్దో టం, తీగలపల్లి గ్రామాలలో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించి లబ్దిదా రులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాంచంద్రయ్య, తహ సీల్దార్ శ్రీనివాస్ , మార్కెట్ యార్డు చైర్మన్ హరలింగం, మైసమ్మ దేవాలయ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి , మండల కాంగ్రెస్ నాయకులు వాసు యాదవ్ ,నవాజ్ రెడ్డి , వెంకటేష్ గౌడ్ , రాంప్రసాద్ , కోట్ల రాజేష్ , కొల్లి నర్సింహులు, రమేష్ గౌడ్ , నర్సింహులు , భూపాల్ రెడ్డి , రవీందర్ రెడ్డి , హమీద్ , మహెక్, శంకర్ నాయక్ , రాములు , ఆనంద్, బంక వెంకటయ్య , బంక ఆంజనేయులు , రాజశేఖర్, బక్క బాలయ్య , యువత అధ్యక్షుడు నీలకంఠ, సురేష్ , వెంకటేష్, శివ కుమార్ , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
వనపర్తి
బుధవారం | ఏప్రిల్ 02, 2025 | www.navatelangana.com

ఢిల్లీ బయలుదేరిన మక్తల్ ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఆత్మకూరు

మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిట శ్రీహరి మంగళవారం హైదరాబాదు నుంచి న్యూఢిల్లీ బయలుదేరారు. ఈ సందర్భంగా ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి ఘనంగా వీడ్కోలు చెప్పి పంపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మంత్రి పదవిని తీసుకొని రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్, కాంగ్రెస్ మండల నాయకులు పరమేష్, నల్లగొండ శ్రీనివాసులు, రహమతుల్లా, తులసిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఒక్కరోజులో ఆరు సాధారణ డెలివరీలు

- వైద్య సిబ్బందికి డీఎంహెచ్ఓ అభినందనలు



నవతెలంగాణ-పెబ్బేరు

ఒక్కరోజులోనే ఆరు సాధారణ డెలివరీలు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం రాత్రి నుంచి మంగళవారం ఉదయం 8గంటల వరకు ఆరు గర్భిణీకు సాధారణ డెలివరీలు చేసిన సందర్భంగా మంగళవారం పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లే శ్రీనివాసులు సందర్శించి ప్రసవాలు జరిగిన బాలింతలను చంటి బిడ్డలను పరీక్షించారు. వారందరూ ఆరోగ్యంగానే ఉన్నారని చెప్పారు. అలాగే డెలివరీలు చేసిన డాక్టర్ ప్రవళికను, స్టాఫ్ నర్సింగ్ చరితను, కాంటిజెన్సీ వర్కర్ గౌరీని, పీహెచ్‌సీ సిబ్బందిని అభినందించినారు.కార్యక్రమంలలో హెల్త్ సూపర్వైజర్స్ లీలమ్మ, స్వరూప రాణి, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, డాటా ఎంట్రీ ఆపరేటర్ రాజేష్ గౌడ్, స్టాఫ్ నర్సింగ్ ఊర్మిళ, కృష్ణ తదితరులు ఉన్నారు.

లో-వోల్టేజి సమస్య పరిష్కరించాలి

నవతెలంగాణ-వీపనగండ్ల



చిన్నంబాయి మండల పరిధిలోని మియాపూర్ గ్రామంలో లో-వోల్టేజ్ ఈ సమస్యను పరిష్కరించాలని సీపీఐ(ఎం) మండల నాయకులు రాజేందర్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామంలో విద్యుత్ సమస్య ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఏర్పడుతున్నారు. లో-వోల్టేజ్ సమస్య నెలకున్నదని అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయాలని అనేక సార్లు విద్యుత్ అధికారులకు దృష్టికి తీసుకెళ్లిన జరిగిందని అధికారులు సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. తాగునీటి సమస్య కూడా నెలకున్నదని, పరిష్కారం కోసం గేట్ వాల్ ఏర్పాటు చేస్తే కాలనీలకు నీటి సమస్య పరిష్కారం చేయవచ్చన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శికి గేటు వాల్ ఏర్పాటు చేయాలని చెప్పినా ఏర్పాటు చేయడం లేదన్నారు. మండలస్థాయి అధికారులు, లో-వోల్టేజి సమస్య, గేటు వాల్ ఏర్పాటు చేసి తాగునీటి సమస్య పరిష్కరించకపోతే ప్రజలను సమీకరించి ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

కంటి వైద్య శిబిరం విజయవంతం



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోనే ప్రభుత్వ ఆస్పత్రిలో మంగళవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైనట్లు ఆస్పత్రి సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమం మహబూబ్‌నగర్ కందూరు రాంరెడ్డి కంటి వైద్యశాల నిర్వహించినట్లు వారు తెలిపారు. పరీక్షల్లో నిర్వహించిన వారిలో 26మందికి కంటి ఆపరేషన్ అవసరం ఉండడంతో మహబూబ్‌నగర్ కంటి వైద్యశాలకు తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవేంద్రనాథ్, ఎన్జీవో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి ఉచిత సన్న బియ్యం


- అదనపు కలెక్టర్ రెవెన్యూ జి.వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-వనపర్తి రూరల్

ఏప్రిల్ 2 నుంచి వనపర్తి జిల్లాలో తెల్ల రేషన్ కార్డుల వారికి చౌక ధర దుకాణాల నుంచి ఉచితంగా సన్న రకం బియ్యం సరఫరా చేయనున్నట్లు అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం జిల్లాలోని ఆయా నియోజకర్గాల్లో స్థానిక ఎమ్మెల్యే చౌకధర దుకాణాల్లో సన్న రకం బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని ఆయన వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా 1,59,353 తెల్ల రేషన్ కార్డులు ఉండగా 5,22,367 మంది కుటుంబ సభ్యులు ఉన్నట్లు గణాంకాలు వెల్లడించారు. రేషన్ కార్డులోని ఒక్కో కుటుంబ సభ్యునికి నెలకు 6 కిలోల చొప్పున సన్న రకం బియ్యం ఉచితంగా ఇవ్వనున్నారు. దీనికోసం జిల్లాలో 3309 మెట్రిక్ టన్నుల సన్నరకం బియ్యం అవసరం ఉంటుంది. బుధవారం నుంచి జిల్లాలోని మొత్తం 324 చౌకధర దుకాణాల్లో సన్న బియ్యం ఉచిత పంపిణీ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లాలో సన్న రకం బియ్యం పంపిణీ చేయుటకు అవసరమైన ధాన్యం నిల్వలు ఉన్నట్లు అదనపు కలెక్టర్ వివరించారు. జిల్లాలోని తెల్ల రేషన్ కార్డు కుటుంబాలు ప్రభుత్వం ద్వారా ఇస్తున్న ఉచిత సన్న రకం బియ్యాన్ని తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు



నవతెలంగాణ-వంగూరు

సువర్చలాసహిత ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో ఈనెల 1వ తేదీ నుంచి 4వ తేదీ వరకు జరగను న్నట్లు ఆలయ చైర్మన్ ముత్యాల విష్ణువర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ గున్న శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఉదయం 6గంటల నుంచి సుప్రభాత సేవ అఖండ జ్యోతి ప్రజ్వలన, గణపతి పూజ, పుణ్యావచనం, యంత్ర పూజలు, 2న బుధవారం సహస్రనామ పూజలు, హోమధాలు పంచామృత స్థానాలు, క్షీరాధివాసం మంత్రపుష్పం, పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, గోవింద్ మాంబల, ఆంజనేయ స్వామి ఊరేగింపు జరుగుతాయి. 3న గురువారం కలశం పూజలు హోమధాలు వాస్తు పూజ, యంత్రస్థాపన, దేవత విగ్రహాల స్థాపన, 4న శుక్రవారం పోలేరమ్మ బోనాలు ఈ ఉత్సవాలు జరుగుతున్న నాలుగు రోజులపాటు అన్నదాన కార్యక్రమాలు, ఈ ఉత్సవాలకు వచ్చిన భక్తులకు ఎలాంటి అవాంఛనీయ చర్యలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ చైర్మన్ తెలిపారు. దేవాలయం విద్యుత్ కాంతులతో ముస్తాబు చేశామని అన్నారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

పసి పిల్లలకు పౌష్టికాహారం పంపిణీ

నవతెలంగాణ-వీపనగండ్ల

మండల కేంద్రంలో అంగన్వాడీ సెంటర్‌లో మంగళవారం గ్రామ ఎంతో న్యూట్రిషన్ డే సందర్భంగా అంగన్వాడీ సెంటర్ పసి పిల్లల ఎదుగుదల కోసం ప్రభుత్వం నుంచి అందిన గుడ్లు, బాలామృతం చిన్నారుల తల్లులకు గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు ఎత్తం చిట్టమ్మ, కార్యదర్శి ముంత అలివేల పంపిణీ చేశారు. ఏడు నెలల నుంచి మూడేళ్ల వరకు వయసున్న పిల్లలు ప్రభుత్వం నుంచి సరుకులు అందజేయడం జరుగుతుందన్నారు. జీరో వయసు నుంచి ఐదేళ్లు ఉన్న పిల్లలకు ఎత్తు, బరు వులు తీయడం జరిగిందని తక్కువ బరువు లో ఉన్న పిల్లలను గుర్తించి చిల్డ్రన్ హోమ్‌కు పంపిం చడం జరుగుతుందని, అంగన్వాడీ కార్యకర్తలు సుగుణ బాయ్, ఎల్లమ్మ మహేశ్వరి పేర్కొన్నారు. కార్యక్రమంలో హెల్పర్లు లచ్చమ్మ, నీరజ, చిన్నారులు, తల్లులు తదితరులు ఉన్నారు.



విద్యార్థుల నిర్బంధాన్ని ఖండిస్తూ నిరసన





నవతెలంగాణ -వనపర్తి రూరల్

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థుల మీద, ఎస్ఎఫ్ఐ విద్యార్థి యూనియన్ నాయకుల మీద పోలీసుల నిర్బంధాన్ని ఖండిస్తూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం పాటను విరమించుకోవాలని సీపీఐ(ఎం) వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రాజీవ్ చౌక్ నందు నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమం పార్టీ పట్టణ కార్యదర్శి ఎం.పరమేశ్వర చారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.డి.జబ్బర్ మాట్లాడుతూ హెచ్‌సీయూ భూముల రక్షణ కోసం సీపీఐ(ఎం) నాయకులను, వనపర్తి జిల్లాలోని సీపీఐ(ఎం) కార్యకర్తలను, ప్రజా సంఘాల నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడాన్ని అన్ని వర్గాల ప్రజలు ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకించారని వారన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ ముందు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన చేయడం జరిగిందని, ఈ నిరసనకు పోలీసులు అడ్డుకొని పోలీసు వాహనాలలో, పోలీస్ స్టేషన్లకు తరలించి అరెస్టు చేయడం జరిగిందని, దీనిని సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని వారన్నారు. అన్ని విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు, అన్ని రాజకీయ పార్టీలు ఏకమై హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్థలాన్న వేలం వేయకుండా అడ్డుకోవాలని వారన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పోరాటాల మీద, నాయకుల మీద నిర్బంధం పెరిగిందని వారు విమర్శించారు. గతంలో ప్రతిపక్షంలో కాంగ్రెస్ ఉన్నప్పుడు ప్రజలకు మాయమాటలు చెప్పి ఇప్పుడు అధికారం చేపట్టాక గత ప్రభుత్వం అనుసరించిన విధానాలను ఈ ప్రభుత్వం అనుసరిస్తుందని వారు గుర్తు చేశారు. ప్రభుత్వ మునగడ కోసం ప్రభుత్వం భూములను అమ్ముకోవడం సరైనది కాదని, 400 ఎకరాల హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూమిని అమ్మకానికి పెట్టే ప్రయత్నాలను ప్రభుత్వం ఇప్పటికైనా విరమచుకోవాలని వారి డిమాండ్ చేశారు. విశ్వ విద్యాలయానికి కేటాయించిన భూమిని అమ్మకానికి పెట్టడం సరైన చర్య కాదని, దానిని యూనివర్సిటీ అభివృద్ధికి వినియోగించుకోవాలని, ఇంకా ఆ యూనివర్సిటీని అభివృద్ధి దిశగా చర్యలు తీసుకోవాలని వారన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు ఎస్ఎఫ్ఐ నాయకత్వంలో గత కొన్ని రోజులు నుండి పోరాడుతున్నారని, ఉన్నట్టుండి పెద్ద ఎత్తున పోలీసులు యూనివర్సిటీ తూర్పు క్యాంపస్లలోకి బుల్డోజర్లతో ప్రవేశించడాన్ని, ప్రభుత్వం ఎంపిక చేసినటువంటి 400 ఎకరాల స్థలం దాటి తూర్పు క్యాంపస్ స్థలంలో చదును చేయడని తీవ్రంగా ఖండిస్తున్నామని వారన్నారు. విద్యార్థులు స్థలాన్ని అమ్మొద్దని ప్రశ్నిస్తున్న, నిరసన తెలుపుతున్న విద్యార్థులను అరెస్టు చేయడం పోలీస్ స్టేషన్‌లో నిర్బందించడం దారుణమైన చర్యని తిరిగి వారిని మరోసారి ఆందోళనలు చేయకుండా ఉండాలని, ఆ విధంగా మాట్లాడితేనే విడుదల చేస్తామని, ఒత్తిడి చేయడం దారుణమైన చర్యని వారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చకుండా ఈ విధంగా వ్యవహరించడం సరైన చర్య కాదని 400 ఎకరాల భూమి అమ్మకం ప్రయత్నాలను విరమించుకోవాలని, విద్యార్థుల మీద పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.రాజు, డి.బాల్‌రెడ్డి, పట్టణ కమిటీ సభ్యులు డి.కురుమయ్య, గంధం మదన్, జి.గట్టయ్య, డి.బాలరాజు, నందిమల్ల రాములు, బీసన్న, కురుమయ్య, పుల్లయ్య, బాలపీరు, బాలరాజు, కమలాకర్, శ్రీనివాసులు, జి.భాస్కర్, ఉమా పాల్గొన్నారు.



వీపనగండ్ల : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాల ప్రభుత్వ భూములను వేలాన్ని ఆపాలని ప్రజా సంఘాలు చేస్తున్న ధర్నాకు వెళ్లకుండా సీపీఐ(ఎం) మండల నాయకులు సీహెచ్.వెంకటయ్య, ఆశన్న, ఈశ్వర్, నవీన్‌లను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించడం తగదని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి డి.బాల్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం భూములను అమ్మడం ద్వారా ఆదాయం సమకూర్చుకోవాలని చేసే ఆలోచన మంచిది కాదని, ప్రభుత్వ భూముల్లో పేదలు గుడిసెలు వేసుకుని నివాసం చేస్తుంటే ఆ గుడిసెలను తగలబెట్టి నిర్బంధించి వారు ప్రజాదనం దోచుకుంటున్నారని, వారి మీద దమనకాండ చేసే ఈ ప్రభుత్వం, ప్రభుత్వ భూమి ఎట్ల వేలం వేసి అమ్మడం జరుగుతుందని ప్రశ్నించారు. ఎన్ని నిర్బంధాలు విధించిన ప్రభుత్వ ఆస్తి అమ్మలేరని రానున్న తరాలకు ఈ ఆస్తులు కాపాడి అందిస్తామన్నారు.

ఆత్మకూర్ : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ. లోని 400 ఎకరాల భూములను తెలంగాణ ప్రభుత్వం వేలం వేయడం ప్రైవేట్ సంస్థలకు అప్పగించడంను నిరసిస్తూ నేడు ఛలో హెచ్‌సీయూ పిలుపునివ్వడంతో అమరచింతలో మంగళవారం సీపీఐ(ఎం) జిల్లా నాయకులు రమేష్, ఎస్.అజయ్‌లను పోలీసులు అరెస్టు చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. ఈ భూములు హెచ్‌సీయూ పరిధిలోకి రావని ప్రభుత్వ వాదన, హెచ్‌సీయూ రిజిస్టర్ ఇంకా సర్వే పూర్తిచేసి హద్దులు ఏర్పాటు చేయలేదని, ఇవిదంగా రెండు వాదనలు వస్తున్న తరుణంలో 400 ఎకరాల భూములను కార్పొరేట్ సంస్థలకు ధారదత్తం చేయడాన్ని సీపీఐ(ఎం) తీవ్రంగా ఖండిస్తున్నదని వారు విమర్శించారు. కాంగ్రెస్ ప్రజా పాలన అంటే ప్రజాస్వామ్యాన్ని రక్షించాల్సింది పోయి. గత కేసీఆర్ పాలన తీరుగానే విద్యార్థులపై లాఠీచార్జీలు అక్రమ అరెస్టులను చేయటం ఏంటని వారు ప్రశ్నించారు.ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కులపై నిర్బంధం సరికాదని సందర్భంగా వారు హితవు పలికారు. ఇప్పటికైనా కాంగ్రెస్ తెలంగాణ ప్రభుత్వం ఈ భూములపై పునరాలోచించి. భూములను వేలం వేసి కార్పొరేట్లకు అప్పనంగా అప్పగించే విధానానికి స్వస్తి చెప్పి ప్రభుత్వ భూములను కాపాడాలన్నారు.

పాఠశాలల ఆవరణలో నర్సరీ



నవతెలంగాణ-గట్టు

పాఠశాల ఆవరణంలోని గత మూడు సంవత్సరాల నుంచి నర్సరీ కొనసాగుతా ఉంది ఇది గట్టు మండల పరిధిలోని మాచర్ల గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల ప్రాథమిక పాఠశాల ఆవరణంలోని గత మూడు సంవత్సరాల నుంచి నర్సరీ ఇక్కడే కొనసాగుతోందని అధికారులకు చెప్పిన కూడా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇది ఇలాగ ఉండగా జిల్లా పరిషత్ పాఠశాలలో సుమారు 400 మంది పై విద్యార్థులు ఉన్నారు. అంతేకాకుండా ప్రాథమిక పాఠశాలలో 280 మంది పైగా విద్యార్థులు చదువుకుంటున్నారు. ఇదే ఆవరణంలోని ఒక గ్రామపంచాయతీ కార్యాలయం, అంగన్వాడీ పాఠశాల కూడా ఉంది. నర్సరీ వల్ల ప్రమాదంలో జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని గ్రామస్తులు, విద్యార్థులు తల్లిదండ్రులు వాపోతున్నారు. నర్సరీ వలన పాములు, తేళ్ల వచ్చే ప్రమాదాలు ఎక్కువగా ఉన్నాయి. గత కొన్ని రోజుల క్రితం పాములు కూడా వస్తున్నట్లు పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. అదృష్టం కొద్దీ ఉపాధ్యాయులకు గాని విద్యార్థులకు గాని ఎటువంటి ప్రమాదాలు జరగలేదు కనుక నర్సరీని పాఠశాల ఆవరణ నుంచి వేరేచోటికి మార్చాలని పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. లేనియెడల ఈ నర్సరీ వల్ల పాములు కానీ తేళ్లు కానీ వచ్చి ప్రమాదం జరగడానికి ఎక్కువగా అవకాశాలున్నాయని వెంటనే నర్సరీని తొలగించాలని ఉపాధ్యాయులు తెలిపారు. జిల్లా అధికారులు వెంటనే స్పందించాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు. ఎంపీడీవో చెన్నయ్యని వివరణ కోరగా వచ్చే జూన్, జూలైలో పాఠశాల ఆవరణంలో నుంచి తొలగిస్తామని ఆయన తెలియజేశారు.

నర్సరీని తొలగించాలని గతంలో ఎంపీడీఓకు అప్పీలు చేశాం...



నర్సరీను తొలగించాలని గతంలో ఎంపీడీఓ చెన్నయ్యకు అప్పీలు చేశాం. ఇక్కడ అంగన్వాడీ కేంద్రాల్లోనీ పిల్లల నుంచి పదో తరగతి వరకూ దాదాపు 900 మంది విద్యార్థులు ఉన్నారు. ఈ నర్సరీ వల్ల రోజు పాములు, ఇతర విష పూరిత జంతువుల నుంచి విద్యార్థులకు రక్షణ కల్పించే విషయంలో ప్రభుత్వ పెద్దలు పునరాలోచన చేసి వెంటనే ఈ నర్సరీని ఇక్కడ నుంచి స్థానచలనం చేయాలి.

– బలిగేర రఘుకుమార్, జిల్లా పరిషత్ పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్.

నిందితులను కఠినంగా శిక్షించాలి

- బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ

నవతెలంగాణ - ఊరుకొండ

నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండ పేట శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ పరిసర ప్రాంతంలో శనివారం రాత్రి జరిగిన అమానవీయమైన సంఘటన మహిళపై అత్యాచారం విషయంలో అత్యాచారానికి పాల్పడిన రేపిస్టులను కఠినంగా శిక్షించాలని బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. మంగళవారం ఊరుకొండ మండలం ఉరుకొండ పేట శ్రీపతి ఆంజనేయస్వామి దేవాలయానికి చేరుకుని వారు మాట్లాడుతూ.. ఓ మహిళపై ఏడు మంది సామూహికంగా అత్యాచారానికి పాల్పడడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ సబ్ సాధన కమిటీ ఆధ్వర్యంలో ఘటనా స్థలాన్ని పరిశీలించి నిజ నిర్ధారణ చేసి ఆలయ ఈవో మరియు పోలీసులతో మాట్లాడారు. ఈ సందర్భంగా బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ



నాయకులు మాట్లాడుతూ.. నిందితులు ఎవరైనా సరే ఎంతటి వారైనా సరే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. చర్యలకు మూలాలు కనుక్కొని అక్కడ చికిత్స చేయాల్సిన అవసరం ఉందని.. దేవాలయ సిబ్బంది, పాలక మండలి నిర్లక్ష్య వైఖరి వీడి భక్తులకు సౌకర్యాలు కల్పించడానికి ప్రయత్నం చేయాలని కోరారు. ఆలయ పరిసర ప్రాంతాలలో వీధిలైట్లు, సీసీ కెమెరాలు మరియు కాంపౌండ్ వాళ్ళ నిర్మించి భక్తుల ప్రాణాన్ని, మానాన్ని కాపాడాల్సిన అవసరం, బాధ్యత ఎంతైనా ఉందని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు సమాజంలో అశాంతిని మేలుకొలుపుతాయని.. అభద్రత భావాన్ని పెంపొందిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. పోలీస్ సిబ్బంది, దేవాలయ అధికారులు సిబ్బంది, పాలకమండలి సంపూర్ణంగా కలిసి పనిచేయాలని కోరారు. ఇకముందు ఇలాంటి సంఘటనలు జరగకుండా భక్తులకు భరోసా కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కోరారు. ఇంతకుముందు కూడా గుట్ట పరిసర ప్రాంతాలలో ఎవరైతే ఒంటరి మహిళలు, విద్యార్థులు, మైనర్ బాలికలు వస్తారో వారిని బెదిరించే పనులు జరుగుతున్నట్టు మా దృష్టికి రావడం జరిగిందని.. ఇక నుంచి పోలీసు వారు భద్రత అంశంలో రాజీ పడకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు. బాధిత మహిళలకు న్యాయం చేయాలని.. నిందితులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ సబ్ ప్లాన్ సాధన కమిటీ తాలూకా ప్రధాన కార్యదర్శి మరియు ఆలయ మాజీ సభ్యులు గోపాల్ , ముఖ్య సలహాదారు సదానందం గౌడ్, కార్మికుల జంగయ్య, ఉపాధ్యక్షులు రమేష్ చారి, దివాకర్ గౌడ్, మరియు వీరస్వామి మాదిగ, మల్లేష్, మేకల రాజేందర్ పాల్గొన్నారు.

4న గోమాత కళ్యాణం



నవతెలంగాణ-వనపర్తి రూరల్

ఈనెల 4న గోమాత కళ్యాణం, లోక కళ్యాణం కొరకు ఆదిత్య పరశ్రీ స్వామి, పీఠాధిపతులు, వేద పండితులు, అతిరత మహారత్నులు ఆధ్వర్యంలో బిజ్వారం గ్రామం, ఉట్కూరు మండలం, నారాయణపేట జిల్లాలో ఈ లోక కళ్యాణం వీక్షించి మీరు మీ కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో హార్దిక పుష్యత్తుతో ఉండాలని, అందరి క్షేమం కాంక్షించి పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నటు వంటి ఈ క్రతువులో అందరూ పాల్గొనాలని ఆహ్వానిస్తున్నట్లు పోచ రవీందర్ రెడ్డి మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద ప్రాంగ ణంలో గోడ పత్రికను విడుదల చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకట్ రెడ్డి, ఆర్మీ రిటైర్డ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి, వేణు, కిషోర్, కంది వెంకటరమణ, పిరమిడ్ ధ్యాన నిర్వాహకులు ఉమేష్ ఉన్నారు.

ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం



వనపర్తి రూరల్ : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 4 ఎకరాల బయోడైవర్సిటీ స్థలాన్ని బుల్డోజర్లతో మట్టి కల్పిస్తూ ఆ స్థలాన్ని అమ్మేందుకు కుట్ర చేస్తున్నారని, బీఆర్ఎస్ నాయకులు వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షులు మాధవరావు సునీల్ వాల్మీకి మాట్లాడుతూ హైదరాబాద్‌కు పశ్చిమ కంఠం అయిన గచ్చిబౌలిలోని 400ఎకరాల ప్రకృతి హరితహారాన్ని నాశనం చేసే విధంగా సీఎం అరాచకానికి ఒడిగట్టాడని, ఇది తప్పు అని ప్రశ్నిస్తున్న విద్యార్థులపై విషయం కక్కే విధంగా పోలీసులు చేత దాడులు జరిపిస్తూ అక్రమ కేసులను బనాయిస్తూ విద్యార్థులను హరిగోస పుట్టిస్తున్నాడన్నారు. హైడ్రా పేరిట పేద, సామాన్య ప్రజల మీద బుల్డోజర్లు పెట్టి వారి ఇండ్లను కూలగొట్టి, లగచర్లలో రైతుల భూములను అక్రమంగా లాక్కున్నారని ఇప్పుడు హెచ్‌సీయూలోని 4 ఎకరాల యూనివర్సిటీని అమ్మలని చూస్తున్నారని ఇది దారుణమైన చర్య అన్నారు. యూనివర్సిటీ భూముల రక్షణ కొరకు పోరాడుతున్న విద్యార్థుల మీద ఆయుధాలు ఉన్నాయనె నెపం మోపి వారి మీద కేసులు పెట్టారని వెంటనే విద్యార్థులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. యూనివర్సిటీని అభివృద్ధి చేసేది మర్చిపోయి దానిని అమ్ముకోవడమేందని ప్రశ్నించారు. ఈ భూములను విద్యార్థులు ప్రజలందరూ కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని వెంటనే ఈ ప్రభుత్వం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేదంటే గాంధీ భవనాన్ని, సీఎం నివాసాన్ని వేలమంది విద్యార్థులతో ముట్టడించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో టౌన్ నాయకులు కావలి భాను ప్రకాష్, శివ యాదవ్, కార్తీక్, ఎస్సీ సెల్ నాయకులు సురేష్, యువజన విభాగం ప్రధాన కార్యదర్శి మోహన్ యాదవ్, పట్టణ యూత్ ఉపాధ్యక్షులు గొర్ల ప్రేమ్ కుమార్, నవీన్ కుమార్, మార్కెట్ డైరెక్టర్ యుగేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ శేఖర్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ దేగ మహేశ్వర్ రెడ్డి, మైనార్టీ అధ్యక్షులు జోయబ్ హుస్సేన్, తదితరులు ఉన్నారు.

భూ ముల వేలం పాటలు ఆపాలి

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం పాటలు ఆపాలని విద్యార్థి సంఘాలు చేస్తున్న ఉద్యమానికి సంఘీ భావం తెలుపుతున్న సిపిఎం నాయకులను పోలీసులు అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నానని సిపిఎం కోడేరు మండల కార్యదర్శి నరసింహ అన్నారు.

ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు కోసం డబ్బులు కావలిస్తే రాష్ట్రంలో అన్యాక్రాంతమైన భూములను వెలికి తీసి ఆర్థిక వనరులు సమకూర్చుకోవాలని ఆయన అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని కాపాడు తానని చెప్పిన విషయాన్ని గుర్తు చేసుకోవాలని అన్నారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థి నాయకులను, సిపిఎం నాయకులను అరెస్టు చేయడం సమంజసం కాదని అన్నారు.

భౌతిక కాయానికి నివాళి

నవతెలంగాణ - గట్టు

మండలంలోని గంగిమన్ దొడ్డి గ్రామానికి చెందిన చాపల తిమ్మప్ప అక్క కుమారుడు హరిజన నరసింహులు సోమవారం అనారోగ్యంతో బాధపడు తూ మృతి చెందాడు. గద్వాల నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు బాసు హనుమంతునాయుడు ఆదేశాల మేరకు.. ఆయన స్వగృహానికి చేరుకొని ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి, నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. గట్టు మండల బాసు గోపాల్ , బీఆరెస్ నాయకులు ఎస్ రాము నాయుడు, సింగిల్ విండో డైరెక్టర్ గువ్వా తిమ్మప్ప, గుడిసె నర్సింహులు, రోల్లి కృష్ణ, కాంగర్ తిమ్మప్ప, ముని, రాముడు, పూజారి నర్సింహులు, ఈదప్ప, కరెప్ప, వీరేష్, గోఖరి, ఏసన్న తదితరులు ఉన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
బుధవారం | ఏప్రిల్ 02, 2025 | www.navatelangana.com

అత్యాచారానికి పాల్పడిన రాక్షసులను కఠినంగా శిక్షించాలి

- జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి
- బాధిత మహిళకు కాంగ్రెస్ అండగా ఉంటుంది
- ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ - ఊరుకొండ

నాగర్‌కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండ పేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయానికి దైవ దర్శనం కోసం వచ్చిన ఓ వివాహిత మహిళను ఊరుకొండ పేట గ్రామానికి చెందిన మహేష్ గౌడ్, హరీష్ గౌడ్, మారుపాకుల అంజి గౌడ్, మట్ట అంజి గౌడ్, మణికంఠ గౌడ్, సాదిక్ బాబా, ఎల్లికట్ట కార్తీక్ గౌడ్‌లు కలిసి అమానవీయంగా సామూహికంగా అత్యాచారానికి పాల్పడిన రాక్షసులను కఠినంగా శిక్షించాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఊరుకొండ పేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయ సమీపంలో ఓ మహిళను ఊరుకొండ పేటకు చెందిన ఏడు మంది సామూహికంగా అత్యాచారానికి పాల్పడిన సంఘటన స్థలానికి ఎమ్మెల్యే చేరుకుని పరిశీలించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాదిత మహిళకు కాంగ్రెస్ అండగా ఉంటుందని.. ఇలాంటి చర్యలు బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై జిల్లా ఎస్పీకి ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడంతోపాటు అత్యాచారానికి పాల్పడిన వారు ఎంతటి వారైనా సరే కఠినంగా శిక్షించాలని కోరినట్లు పేర్కొన్నారు. పవిత్రమైన దేవాలయ సమీపంలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోవడం సరికాదని.. ఈ విషయంపై దేవాలయ సిబ్బంది, పోలీసులు వెంటనే స్పందించి ఆలయ ఆవరణలో లైటింగ్ పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయడంతో పాటు సీసీ కెమెరాలు ఏర్పాటు, బందోబస్తు ఏర్పాటు పటిష్టంగా నిర్వహించాలని కోరారు. అత్యాచారానికి పాల్పడిన దుండగులు గతంలో కూడా ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడినట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, దేవాలయ కమిటీ సభ్యులు, ఈవో సత్య చంద్రారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొమ్ముగొని వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ నిర్మాణాన్ని అడ్డుకుంటే.. ఆయన ఆశయాలను అడ్డుకున్నట్టే

- కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు, అంతటి కాశన్న



నవతెలంగాణ-ఉప్పునుంతల

నాగర్‌కర్నూలు జిల్లా ఉప్పునుంతల మండలం పరిధిలోని కొరటికల్ గ్రామంలో గ్రామపంచాయతీ కూడలి వద్ద డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు కొందరు అడ్డంకులు సృష్టిస్తున్నారని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల పరుషరాములు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో మంగళవారం నిర్మాణానికి అడ్డంకులపై సమావేశం నిర్వహించడం జరిగిందని కేవీపీఎస్ మండల బాధ్యులు చింతల నాగరాజు తెలిపారు. కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు మాట్లాడుతూ గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని నిర్మాణాన్ని అడ్డుకుంటే అంబేద్కర్ భావాజాలాన్ని అడ్డుకున్నట్టే అన్నారు. విగ్రహ నిర్మాణం పూర్తి అయ్యే వరకు దళితులకు గ్రామంలో పోలీసులు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఇంతకుముందు నిర్మించిన అనుమతి లేని కారణంతో దిమ్మెను తొలగించడం జరిగిందన్నారు. కాబట్టి ఇప్పుడు గ్రామపంచాయతీ అధికారులు అనుమతించాలని కోరారు. బుధవారం ఉప్పునుంతల ఎమ్మార్వో కార్యాలయంలో అంబేద్కర్ నిర్మాణానికి వినతిపత్రం కెవిపిఎస్,గ్రామ అంబేద్కర్ దళిత సంఘాల యువత ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. లేని పక్షాన కాలినడకన పాదయాత్ర చేస్తూ విగ్రహ నిర్మాణానికి అనుమతించే వరకు ఆర్డీవో కార్యాలయాని ముట్టడిస్తామని తెలిపారు. సమావేశంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుండె మల్లేష్, గ్రామ మాజీ సర్పంచ్ నాగయ్య గౌడ్, కేవీపీఎస్ గ్రామ నాయకులు ఆర్కపల్లి ప్రకాష్, ఆనంద్, దాసు, శ్రీశైలం, అనిల్, గణేష్, సాయి తేజ, వెల్టూర్ అంబేద్కర్ యూత్ నాయకులు బాలరాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

9న జ్యోతిరావు పూలే విగ్రహ ఆవిష్కరణ

నవతెలంగాణ - తిమ్మాజిపేట



ఈనెల 9న బిజినపల్లి మండల కేంద్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ నాయకుల ఆధ్వర్యంలో జరిగే సంఘ సంస్కర్త సామజిక పితామహుడు మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణ ఉంటుందని దళిత బహుజన సంఘం రాష్ట్ర నాయకులు మంగి విజయ్ తెలిపారు. తెలంగాణ ప్రముఖ కవి, గాయకుడు గిద్దె రాంనర్సయ్యను మంగళవారం హైదరాబాద్‌లోని అమూల్య స్టూడియోలో కలసి విగ్రహ ఆవిష్కరణకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సింగర్ రేలా రేలారే గంగ వివిధ కళా బృందాలు పాల్గొంటారని తెలిపారు. మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహ ఆవిష్కరణ భారీ బహిరంగ సభను, నాగర్‌కర్నూలు జిల్లాలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయలని అన్నారు. కార్యక్రమంలో మాదిగ విద్యార్థి ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు బుషిపాక గణేష్ మాదిగ, బోయ వాల్మీకి సంఘం రాష్ట్ర నాయ కులు శాగది బాలకృష్ణ ఉన్నారు.

సన్న బియ్యం పథకం పేదింట్లో సంతోషం

నవతెలంగాణ - తిమ్మాజిపేట



సన్న బియ్యం పథకం పేదింటి గృహాలలో సంతోషం నెలకోలిందని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నేరళ్లపల్లి మనోహర్ అన్నారు. పేద ప్రజల అభివృద్ధి ధ్యేయంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తుందని పేద ప్రజల ఆకలి తీర్చడానికి సన్నబియ్యం పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమం ప్రవేశపెట్టినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

అంత్యక్రియలకు ఆర్థిక సహాయం



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామానికి చెందిన సూగురి గాలేన్న కొన్ని రోజుల క్రితం నుంచి అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. ఆయనకు భార్య మరణించింది. ఈ విషయం తెలుసుకున్న నక్కలపల్లి గ్రామ నాయకులు మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ దృష్టికి తీసుకువెళ్లిన వెంబడే స్పందించి అంతక్రియల ఖర్చులకు గాను రూ.10వేలు ఆర్థిక సహాయం పంపించాడు. అట్టి రూపాయలు మృతుని కూతురుకు అందజేశారు. నక్కలపల్లి గ్రామ ఉప సర్పంచి మేకల మల్లేష్, గ్రామ పెద్దలు అందరు కలిసి అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొత్త రవీందర్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్లు మొట్టే కుర్మయ్య, మొట్టే సుధాకర్ కాంగ్రెస్ నాయకులు చింతకుంట భాస్కర్, కొమ్మూరు కృష్ణారెడ్డి, దేవరపాక దస్తగిరి మేకల మల్లేష్, బొల్లె చంద్రయ్య బండి ఈశ్వర్, తిరుపతయ్య లింగస్వామి వీరభద్రయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు ఆర్థిక సహాయం



నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీ, బస్టాండ్ వెనకాల ఉన్న అప్నా బజార్, కంప్యూటర్స్ సెల్స్, హార్డ్వేర్ షాపు సోమవారం రాత్రి ప్రమాదవ శాత్తు మంటలు అంటుకొని రెండు షాపులు పూర్తిగా దగ్ధం అవడం జరిగింది. ఈ ప్రమాదంలో సుమారు 50 లక్షల మేరనష్టపోయారు. ఈ విషయం తెలుసుకున్న మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మంగళవారం కల్వకుర్తికి చేరుకొని అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించారు. అనంతరం వారికి లక్ష 16 వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఆయన మాట్లాడుతూ రఘు, రాకేష్ కుమార్‌లకు చెందిన దుకాణాలు అగ్ని పమాదంలో పూర్తిగా కాలిపోయి తీవ్రంగా నష్టపోవడం ఎంతో బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి అందరూ అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్దం పర్వతాలు
- బాధిత మహిళకు పునరావాసం కల్పించాలి
- దేవాలయాల దగ్గర పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఊరుకొండ మండలం ఊరుకొండ పేట దేవాలయం దగ్గర శనివారం రాత్రి కామందులు తప్పతాగి ఒక మహిళపై అత్యాచారం చేసి తీవ్రమైన చిత్రహింసలకు గురిచేసి గాయపరచడం జరిగిందని, ఇలాంటి సంఘటనలు జరగడం ప్రజాస్వామ్యంలో చాలా దుర్మార్గమైన చర్య అని, ఇటువంటి సంఘటనలు ప్రజలందరూ ఖండించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్దం పర్వతాలు విజ్ఞప్తి చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర నిందితులను కఠినంగా శిక్షించాలని, బాధిత మహిళను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్యాంగ్ రేప్‌కి పాల్పడిన నిందితులను ఫాస్ట్ ట్రాక్కోర్టు ఏర్పాటు చేసి విచారణ పూర్తిచేసి కఠినమైన శిక్షలు పడే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా వారితో మహిళలకు వైద్య చికిత్సలు అందించి పునరావాసం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేవాలయం దగ్గర పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా చర్యలు చేపట్టాలని మహిళలకు భరోసా కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు, కందికొండ గీత, జిల్లా నాయకులు పొదిలి రామయ్య, అంతటి కాశన్న, మల్లయ్య, వెంకటేష్, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.



పెంట్లవెల్లి : గ్యాంగ్ రేపిస్టులను శిక్షించాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు డి.ఈశ్వర్ డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఊరుకొండ పేట ఆంజనేయస్వామి దర్శనం కోసం వచ్చిన మహిళపై ఎనిమిది మంది అత్యాచారానికి పాల్పడినటువంటి గ్యాంగ్ రేపిస్టులను ఎంతటి వారైనా వదిలిపెట్టకుండా అరెస్టు చేసి చట్టపరంగా వారిని కఠినంగా శిక్షించి బాధితురాలికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఓ వివాహిత మహిళ పవిత్ర స్థలమైన ఊరుకొండ పేటకు దైవ దర్శనానికి వస్తే 8 మంది పోకిరీలు ఆమెపై అత్యాచారం చేసి అత్యంత దారుణంగా చిత్రహింసలకు గురిచేసిన దుండగులను కఠినంగా శిక్షించి మహిళలకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సభ్య సమాజం, న్యాయం తలదించుకునేలా వ్యవహరించిన దుర్మార్గులకు కఠినమైన శిక్ష విధించాలని ఆయన కోరారు. లేకుంటే మహిళలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు కురుమయ్య, తిమ్మస్వామి, గోవిందమ్మ, రాము, అబ్దుల్లా, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.



చారకొండ : ఊర్కొండ పేటలోని ఆంజనేయస్వామి దర్శనం కోసం వచ్చిన మహిళ పై అదే గ్రామానికి చెందిన ఎనిమిది మంది అత్యాచారానికి పాల్పడిన గ్యాంగ్ రేపిస్టులను వదిలిపెట్టకుండా అరెస్టు చేసి చట్టపరంగా వారిని కఠినంగా శిక్షించి బాధితురాలికి న్యాయం చేయాలని సీపీఐ జిల్లా సమితి సభ్యుడు డాక్టర్ చిలువేరు శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునావృతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి ఏసారపు అశోక్ గౌడ్, నాయకులు జెల్ల బాలయ్య, బొల్లంపల్లి సత్యం నారి, రాజు నాయక్, మెగిళ్ళ శ్రీను, కొమ్ము భారిమ్, బాలస్వామి పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులను ఖండించండి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

హెచ్‌సీయూ భూములను ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అమ్మడానికి సిద్ధపడడాన్ని సీపీఐ(ఎం) పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. ప్రభుత్వం తక్షణమే ఆ భూముల నుంచి వెనక్కి రావాలని మంగళవారం సీపీఐ(ఎం) ఛలో హెచ్‌సీయూకు పిలుపునిచ్చారు. దీన్ని అడ్డుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు అరెస్టులు చేయడానికి సీపీఐ(ఎం) జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. ప్రజా పాలనలో అక్రమ అరెస్టులను ఆపాలని డిమాండ్ చేస్తుంది. ఈ అరెస్టులో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్దం పర్వతాలు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాసులు, జిల్లా కమిటీ సభ్యులు పొదిలి రామయ్య, గుంపల్లి అశోక్ పాల్గొన్నారు.

ఉప్పునుంతల : హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం హెచ్‌సీయూ భూముల వేలాన్ని ఆపాలని హెచ్‌సీయూ ముందు సీపీఐ(ఎం), ప్రజా సంఘాలు ధర్నాకు వెళ్లకుండా ఉప్పునుంతల మండల కేంద్రంలో మంగళవారం పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకట్ రెడ్డి ముందస్తు అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చింతల నాగరాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎండి.సయ్యద్ ఉన్నారు. అలాగే బీజేవైఎం నాయకులను అరెస్టు చేశారు. అరెస్టు అయిన బీజేవైఎం మండల అధ్యక్షులు మొగిలి అంజి మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరన్నారు. అలాగే మీరు తీసుకున్న ఈ అసమర్థ నిర్ణయాన్ని మార్చుకోవాలని హెచ్చరించారు. లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో మేడమోని రాజు, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు సోట వెంకటేష్, మదనగుల సైదులు, శివ పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్ డెస్క్ : కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని పీజీ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యం.తారా సింగ్, పీయూ అధ్యక్షుడు బత్తిని రాము మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేయటం దుర్మార్గపు చర్య అని వారన్నారు. నిర్బంధాన్ని ప్రయోగిస్తూ హక్కులు హరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం మా పాలనలో నిర్బంధాలు ఉండవని ప్రగతి భవన్ కంచెలు తీసివేసి ఇప్పుడు ప్రజల మీదనే నిర్బంధాన్ని ప్రయోగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే అక్రమంగా అరెస్ట్ చేసిన వారిని విడుదల చేయాలన్నారు. ఇటువంటి చర్యలతో విద్యార్థులు చేస్తున్న ఉద్యమాలను ఆపలేరు. ఈ అక్రమ అరెస్టులను ప్రజాస్వామ్య వాదులు, మేధావులు, విద్యార్థులు ఖండించాలన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివ వర్మ, బీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాస్, నాయకులు నవీన్, అభినయ్, కృష్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కోడేరు : ముందస్తు అరెస్టుతో ఉద్యమాలను ఆపలేరని సీపీఐ(ఎం) నాయకులు అన్నారు. మంగళవారం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను వేలం వేయాలని తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఆపాలని విద్యార్థి సంఘాలు ఛలో హెచ్‌సీయూ పిలుపులో భాగంగా ముందస్తుగా సీపీఐ(ఎం) కోడేరు మండల నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)నాయకులు డి.శివయ్య, ఎండి.వలి, వి.రవి, వి.రాజు, కాకం రాముడు, ఎస్ఎఫ్ఐ నాయకులు వి.రాజేష్, పి.మహేష్ వున్నారు.



తిమ్మాజిపేట : తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూములను కాపాడుకోవడం కోసం నిరంతరం పోరాడుతున్న విద్యార్థులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని స్వేరో స్వేరోస్ నెట్వర్క్ రాష్ట్ర నాయకులు గిద్ద విజయ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్‌సీయూ యూనివర్సిటీని దేశానికి మార్గదర్శిగా నిలిచిన యూనివర్సిటీ కంచ గ్రామానికి చెందిన సర్వే నెంబరు 25లో 400 ఎకరాల హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన భూములు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కన్నేసి ఆ భూములను వివిధ శాఖలకు సంబంధించిన కార్యాలయాలు నిర్మించడానికి తీసుకోవాలని చూస్తున్నా మీ ఆలోచన వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. భూములు కాపాడుకోవడం కోసం యూనివర్సిటీ విద్యార్థులు శత విధాలుగా ప్రయత్నాలు చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులతో విద్యార్థులపై దాడులు చేసి కేసులు పెట్టి పోలీస్ స్టేషన్లకు తరలిస్తున్న ఈ నిరంకుశ పాలను వెనక్కి తీసుకొని యూనివర్సిటీ భూములను విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హెచ్‌సీయూ భూములు కాపాడుకోవడం కోసం అవసరమైతే ఏ పోరాటికానికైనా దేనికైనా సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

- మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని నిరుత్సాహానికి గురికాకుండా నిరంతర కృషి అవసరమని మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అన్నారు. ఉగాది పండుగ సందర్భంగా గత రెండు రోజులుగా వెన్నచర్ల గ్రామంలో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను మాజీ ఎంపీపీ సహాయ సహకారాలతో నిర్వహించిన సోమవారం అర్ధరాత్రి వరకు కార్యనిర్వాహాలుగా జెట్టి దామోదర్, మద్దని కురుమయ్య, మద్దిని ప్రదీప్, అలియాస్, ఖాతాల్ పర్యవేషణలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధులు టోర్నమెంట్‌కి, అన్నదాత, ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ, మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ సీనియర్ యువ నాయకుడు దండు నరసింహ హాజరై కబడ్డీ పోటీలను తిలకించారు. కబడ్డీ పోటీల్లో మొదటి బహుమతి గెలిపొందిన జట్టుకు రూ.20వేలు మెమెంటో ను రెండో బహుమతి గెలుపొందిన జటకు రూ.15వేలు మెమెంటోను మూడో బహుమతి రూ.10వేలు మెమెంటోను నాలుగో బహుమతి గెలుపొందిన జట్టుకు రూ.5వేలు మెమెంటోను అందజేశారు. అదేవిధంగా బాలికలు కూడా కూడా కబడ్డీ పోటీలో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేశారు. అనంతం వారిని శార్వాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని ప్రతి ఒక్క క్రీడాకారులు సోదర భావంతో క్రీడలను ఆడాలని, మండలంలో ఉన్న ప్రతి యువ క్రీడాకారులను ప్రోత్సహించడానికి మా వంతుగా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని భరోసా ఇచ్చారు. కాబట్టి ప్రతి క్రీడాకారులు ప్రతి రోజు ప్రాక్టీస్ చేస్తూ మెరుగైన ప్రతిభ కనబరిచే విధంగా ఉండాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ రాద బాలస్వామి, మాజీ ఎంపీటీసీ డీ.రవికుమార్, దేవుని తిరుమలాపూర్ మాజీ సర్పంచ్ వి.సత్యం, గంట్రావుపల్లి మాజీ సర్పంచ్ పగడాల చిన్నయ్య, నక్కలపల్లి మాజీ ఉపసర్పంచ్ మేకల మల్లేష్, ముష్టిపల్లి గ్రామ యువ నాయకులు గాదరి చంద్రశేఖర్, ముష్టిపల్లి శ్రీనివాస్ యాదవ్, వావిళ్ళ బావి సుధాకర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు డి లక్ష్మీకాంతం, కొత్త రవీందర్ రెడ్డి, మొట్టె శేఖర్, నాయకులు వి.బాలింగాచారి, బైరాములు జంగం పెద్ద నాగరాజు, గడ్డి గోపుల నాగేంద్రం, మొట్టే కుర్మయ్య, మొట్టే సుధాకర్, బొల్లె విష్ణు, ఎం.శంకర్, సురేష్ గౌడ్, ఇరుగదిండ్ల మల్లేష్, వి.స్వామి, వి.రామకృష్ణ, అఫీషియల్స్‌గా పీఈడీ వినయ్ కుమార్ గౌడ్, పీఈటీలు రాఘవేంద్ర, వంగూరి రమేష్, ఉచ్చపోతు శంకర్, ఇరగ దిండ్ల మల్లేష్, యాదయ్య, పెద్దలు, కాంగ్రెస్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.





అభివృద్ధిలో కల్వకుర్తి అగ్రభాగం

- రూ. 600ల కోట్లతో మొదలయిన వివిధ రకాల పనులు
- ప్రారంభమైన రఘుపతిపేట రామగిరి బ్రిడ్జీ పనులు
- పేద ప్రజల కల సాకారం కోసం అవిరళ కృషి
- సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో ప్రాజెక్టు పనులు పూర్తి
- నవతెలంగాణతో కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎమ్మెల్యే కల్వకుర్తి

అభివృద్ధిలో కల్వకుర్తిని అగ్రబాగాన నిలబెట్టేందుకు శక్తించన లేకుండా కృషి చేస్తున్నాను. గత ఆర్థిక సంవత్సరం రూ.600 కోట్లతో పంచాయితీరాజ్, ఆర్‌అండ్‌బీ, ప్రాజెక్టు పనులతో పాటు వివిధ రకాల పనులు ప్రారంబం అయ్యాయి. మరికొన్ని టెండర్‌దశలో ఉన్నాయి. నాలుగు నియోజకవర్గాలకు రవాణా సౌకర్యం కల్పించే రఘుపతిపేట రామగిరి మధ్యలో బ్రిడ్జ్ నిర్మాణ పనులు మొదలయ్యాయి. సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో కల్వకుర్తి నియోజకవర్గాన్ని తెలంగాణలోనే అగ్రబాగాన నిలబెట్టేదిశగా పనులు చేస్తున్నాం. పేదల కల సాకారం అయ్యేలా ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాస్, ప్రతిపేద కుటుంభానికి సన్నబియ్యం రుణమాఫి, రైతు బరోసా వంటి పథకాల వల్ల పేదల కల సాకారం కోబోతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరం ముగిసిన సందర్భంగా ఆయన నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు.

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నవ : రాష్ట్ర అభివృద్ధిపై మీ అభిప్రాయం ఏమిటి?

కసిరెడ్డి : రాష్ట్రంలో నియంత పాలన ముగిసి ప్రజా పాలన మొదలయ్యింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సీఎంగా రేవంత్‌రెడ్డి బాద్యతలు చేపట్టగానే మేము పాలకులు కాదు సేవకులమని అధికారం చేపట్టిన మొదటి రోజు సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అది ఇప్పుడు నిరూపిస్తున్నాం. మాకు అధికార దాహం లేదు. అభివృద్ధి చేయాలనే కాంక్షతో పనిచేస్తున్నాం. కొందరు ప్రతిపక్ష నాయకులు ఇష్టం వచ్చినట్లు కాంగ్రెస్‌ను విమర్శి స్తున్నారు. వారు రాష్ట్ర స్థితిగతులను పరిగణలోకి తీసుకొని పారదర్శ కంగా మాట్లాడాలి. నోటికి వచ్చినట్లు మాట్లాడటాన్ని ప్రజలు గమనిస్తున్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయని పనులు దేశంలో ఏరాష్ట్రం అమలు చేయని బీపీఎల్ కుటుంబాలకు సన్న బియ్యం పథకాన్ని ఉగాది నుంచి ప్రారంభించి ఏప్రిల్ నుంచి పేదలకు సన్న బియ్యం అందజేయ బోతున్నాం. ఈ పథకం ప్రారం భించడమే ప్రజాపాలనకు నిదర్శనంగా చెప్పవచ్చు. యువతకు రాజీవ్‌యువ వికాస్, ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, రైతుభరోసా, రూ.500లకే గ్యాస్, గృహజ్యోతి పథకం కింద 200ల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ.. కాంగ్రెస్ చిత్తశుద్దిని నిరూపించుకుంటుంది.



నవ : గత ఆర్థిక సంవత్సరంలో ఎటువంటి అభివృద్దిని చేశారు?

కసిరెడ్డి : గత ఏడాది ఆర్థిక సంవత్సరంలో రూ.600 కోట్లతో అభివృద్ధి పనులు చేశాం. కొన్ని పనులు మొదలయ్యాయి. మరి కొన్ని టెండరు దశలో ఉన్నాయి. పంచాయితీ రోడ్ల కోసం రూ.150 కోట్లు మంజూరయ్యాయి. ఆర్‌అండ్‌బీ రోడ్ల కోసం రూ.189 కోట్లు, బ్రిడ్జీల కోసం రూ.52 కోట్లు ప్రొసీడింగ్స్ వచ్చాయి. పనులు జరుగుతున్నాయి. కొన్ని టెండర్ దశలో ఉన్నాయి. పీఆర్ రోడ్ల కోసం 297 కిలోమీటర్ల మేర పనులు చేయాల్సి ఉంది. జాతీయ రహదారులు మినహా మిగితా పనులు జరుగుతున్నాయి. రఘుపతిపేట దగ్గర చెక్‌డ్యాంతో పాటు రూ.45 కోట్లతో బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఆమన్ గల్ ఆస్పత్రికోసం రూ.18 కోట్లు వచ్చాయి. పనులు జరుగుతున్నా యి. కల్వకుర్తిలో 100 పడకల ఆస్పత్రి కోసం 45.55 కోట్లు వచ్చి శర వేగంగా పనులు జరుగుతున్నాయి. కెఎల్ఐలో ముంపుకు గురైన రైతులకు పరిహారంగా రూ.80 కోట్లు అందజేశాం. కెఎల్ఐ ద్వారా మాడ్గుల వరకు నీళ్లు అందుతున్నాయి. ఇంకా కొన్ని ప్రాంతా లకు నీళ్లు రావాల్సి ఉంది. వచ్చే ఏడాదికి పూర్తిస్థాయిలో అందించేం దుకు కృషి చేస్తున్నాం. సీసీ రోడ్ల కోసం రూ.50 కోట్లను అందజేశాము. 1600 మందికి స్ప్రింక్లర్‌లు అందజేశాం. 50శాతం సబ్సిడీతో రెండు ట్రాక్టర్ల ను ఇంకా వ్యవసాయ పనిముట్లను అందజేశాం.వేసవిలో సాగునీటి ఎద్దడి రాకూ డదనే రూ.5 కోట్లతో మిషన్‌భగీరథకకు నిధులు కెటాయించాం.

నవ : పట్టణ ప్రాంతాల అభివృద్ధి కోసం నిధులు ఏమైనా వచ్చాయా..?

కసిరెడ్డి : కల్వకుర్తి పట్టణ అభివృద్ధి కోసం రూ.60 కోట్లు ఖర్చు చేశాం. ఆమన్‌గల్ మున్సిపాల్టీకి రూ.10 కోట్లు మంజూరయ్యాయి. మాడ్గుల అంతర్గత డ్రైనేజీతో పాటు పలు అభివృద్ధి పనుల కోసం రూ.10 కోట్లు, పాఠశాల కోసం రూ.10 కోట్లు వచ్చాయి. వెల్దండ మండలానికి రూ.ఐదు కోట్లు, తాండ్ర పాఠశాలకు రూ.5 కోట్లు, మాడ్గులకు 30 బెడ్ల ఆస్పత్రికోసం 12.70 కోట్లు మంజూరయ్యాయి. అంబులెన్సులు నిరంతరాయంగా నడుస్తున్నాయి. ఆర్టీసీ డిపోకు 16 బస్సులు వచ్చాయి. దీంతో ఆర్టీసిలో రద్ధీకి ఉపశమనం కల్గుతోంది.

నవ : ప్రజలకు మీరిచ్చే సూచనలు, సలహాలు ఏమిటి?

కసిరెడ్డి : ప్రజలు విజ్ఞులు కాంగ్రెస్ పాలనను గత బీఆర్ఎస్ పాలనను గమనించలేరన్న అమాయకులు కారు. వారు 10ఏళ్ల పాలనను చూసిన తర్వాతనే మాకు అధికారం ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం ఇక్కడ ప్రజా పాలన అమలవుతోంది. ఏక కాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేశాం. రెండు లక్షల రుణమాఫీ చేయడానికి బీఆర్ఎస్‌కు 10ఏళ్ల కాలం పట్టింది. కల్వకుర్తి నియోజవర్గంలో సమస్య ఏదైనా ఉంటే నా దృష్టికి తీసుకురండి పరిష్కారం కోసం శాయిశక్తులా కృషి చేస్తాను. స్వల్ప కాలంలోనే ఇంత అభివృద్ధి చేసి చిత్తశుద్దిని నిరూపించుకున్నాం. రాబోయే కాలంలో మరింత అభివృద్ధికి సహకరించాలి. ప్రభుత్వం చేసే అభివృద్ధికి ప్రజలు సహకరించి కాంగ్రెస్‌కు అండగా నిలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

యూనివర్సిటీ భూములను కాపాడాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్



నవతెలంగాణ- నారాయణపేట

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్య దర్శి గోపాల్, సీఐటీయూ జిల్లా కార్య దర్శి బాల్‌రామ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాల యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ భూములు, సంపదను కార్పొరేట్, బడా కంపెనీలకు అప్ప జెప్పే విధానాన్ని మానుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు యూనివర్సిటీల బలోపేతానికి పని చేయాల్సింది పోయి యూనివర్సిటీ లను బలహీన పరిచే విధంగా తమ చర్యలను కొనసాగించడం సిగ్గు చేటని విమర్శించారు. 2వేల ఎకరాలకు పైగా ఉన్న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు గత ప్రభుత్వాలు అమ్ముకోవడం వలనే నేడు1500 ఎకరాలకు మాత్రమే మిగిలి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్సిటీ భూములను రక్షించాలని విద్యార్థిని విద్యా ర్థులు మంగళవారం పెద్ద ఎత్తున ఉద్యమిస్తే వారిపైన పోలీసులు జులూమ్ ప్రయోగిస్తూ పోలీస్ స్టేషన్లకు లాకెళ్లి నిర్బంధించడం దారుణమని విమర్శి ంచారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ నాయకులను అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ల కు తరలించడం సరైంద కాదని అన్నారు. నారాయణపేట జిల్లాలో కూడా ఎస్ ఎఫ్ఐ నాయకులను నారాయణపేట లో నరహరి, దామరగిద్ద లో మోహన్, మహేష్, నర్వ లో మహేందర్ లను అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లకు తరలిం చారన్నారు. ఆరెస్టు చేసిన వారిని బేషరతుగా విడుదల చేయలని అన్నారు. ప్రజాస్వామ్యం ఏడో గ్యారెంటీ అని చెప్పు కుంటున్నా రాష్ట్ర ముఖ్య మంత్రి ఏ.రేవంత్ రెడ్డి నేడు ప్రజా ఉద్యమాలపై కార్మిక ఉద్యమాలపై ఉక్కు పాదం మోపుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచన చేసి యూనివర్సిటీ భూములను యూని వర్సిటీలకి ఇవ్వాలన్నారు. అలా ఇవ్వకుండా ప్రభుత్వం మొండిగా నిరంకుశంగా ప్రభుత్వ ఆస్తులను బడా కార్పొరేట్ శక్తులకు, బడా కంపెనీలకు దార దత్తం చేస్తే గత పాలకులకు పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు.

తప్పుడు పోస్టులు చేస్తే కేసులు

- గద్వాల సీఐ టంగుటూరి శ్రీను



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గతంలో ఎప్పుడో జరిగినా వివాదాలు పరిష్కరించబడి ప్రశాంతంగా ఉన్న ప్పటికీ వాటికి సంబంధించిన వీడియోలను మరల సోషియల్ మీడియాలో పోస్టు చేసి తప్పుడూ కథనాలను సోషల్ మీడియా పోస్టు చేసే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని గద్వాల సీఐ టీ. శ్రీను హెచ్చరించారు. గతంలో దాదాపు 3 సంవత్సరాల కిందట కేటీదొడ్డి మండలం ఇర్కిచేడు గ్రామంలో డా. బీ. అర్. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు విషయంలో గ్రామంలో వివాదాలు జరుగగా ఆ సమయంలో గ్రామ పెద్దలు, రెవెన్యూ, పోలీస్ అధికారులు మాట్లాడి డా.బీ.అర్.అంబేద్కర్ విగ్రహంను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దాదాపు 3 సంవత్సరాలుగా గ్రామంలో ప్రశాంత వాతావరణంలో ప్రజలు కలిసి మెలిసి జీవిస్తున్నారని, అందుకు సంబంధించిన ప్రస్తుత ఫొటో చూడవచ్చని అన్నారు. పాత వీడియోలను కొందరు వ్యక్తులు సోషల్ మీడియాలో మళ్లీ పోస్టు చేస్తూ ఫేక్ న్యూస్ రాస్తూ షేర్ చేసే వారి పై జిల్లా సోషల్ మీడియా సెల్ నిఘా ఉంచిందని పేర్కొన్నారు. వారిని గుర్తించి చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామన్నారు. సోషల్ మీడియాలోఎవరూ కూడా ఫేక్ న్యూస్ ను సర్క్యులేట్ చేయవద్దని, ఉల్లగించినవారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం



నవతెలంగాణ - గట్టు

మండలంలోని గొర్లఖాన్దొడ్డి గ్రామంలో తిక్కతాత జాతర సందర్భంగా నిర్వహించిన జిల్లాస్థాయి కబడ్డీ టోర్నమెంట్‌ను గట్టు గ్రామ మాజీ సర్పంచ్ ధనలక్ష్మి కృష్ణమూర్తి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా గట్టు మాజీ సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందన్నారు. క్రీడాకారులు చక్కటి ప్రదర్శన ఇచ్చి గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. భవిష్యత్‌లో ఇలాంటి ఎన్నో ఆటలు, పాటలు ఆడి ఉన్నతస్థాయికి ఎదిగి మీ గ్రామానికి మీ ప్రాం తానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొర్లఖాన్దొడ్డి మాజీ ఎంపీటీసీ వెంకటన్న గౌడ్, మాజీ ఎంపీటీసీ బొజ్జయ్య నాయుడు , బోయ దేవన్న , ప్రభు , కేకేసి వీరేష్, ఎల్లప్ప , గొర్లఖాన్దొడ్డి గ్రామ పెద్దలు, యువకులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ దరఖాస్తుల నిధులను విడుదల చేయాలి

- ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ డెస్క్

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాల ఎన్ని దరఖాస్తుల నిధులను విడుదల చేసి తక్షణమే పరిష్కరించాలని ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు అన్నారు మంగళవారం ఊట్కూర్ మండల కేంద్రంలోని ఈశ్వర్ మందిరంలో ఉట్కూర్ తాపీమేస్త్రీల సంఘం ఆధ్వర్యంలో సభ్యుల సాధారణ సమావేశం సంగం అధ్యక్షుడు కూతలి నాగేష్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి గౌరవ అధ్యక్షుడు గరిడి లక్ష్మారెడ్డి ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్కోటి చెన్నప్ప ప్రధాన కార్యదర్శి మల్లేపల్లి కృష్ణయ్య హాజరై మాట్లాడారు. కార్మికుల సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకున్న ప్రతి కార్మికుడికి తక్షణమే సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న వందలాది దర ఖాస్తులను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కార్మిక సంఘం మాజీ అధ్య క్షుడు అంజప్ప, లోడ్డ నారాయణ, సహాయ కార్యదర్శి కుమ్మరి శ్రీను, ఎస్ లింగప్ప, బలరాం, లక్ష్మణ్, కిస్టు,శంకర్, తాపీ మేస్త్రీలు, కూలీలు పాల్గొన్నారు.

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ .. భూముల విషయంలో పునరాలోచించాలి

- జిల్లా యువ నాయకులు బండారి ఎస్. రాజు

నవతెలంగాణ - మల్దకల్



మండలకేంద్రంలోని ప్రైవేట్ ఆఫీస్‌లో జిల్లా యువ నాయకుడు బండారి ఎస్. రాజు మాట్లాడుతూ హైద రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాలు భూ ముల పరిరక్షణ కోసం పాటు పడుతున్న విద్యా ర్థులపై ప్రభుత్వం చే స్తున్న అణిచివేత చర్య దుర్మార్గం అని జిల్లా యువ నాయకులు బండారి ఎస్. రాజు అన్నారు. తొలి దశ తెలంగాణ ఉద్యమం తర్వాత హైదరాబాద్ సెంట్రల్ యూని వర్సిటీని ఏర్పా టు చేయడం జరిగిందని, హైదరాబాద్ సెంట్రల్ యూని వర్సిటీ కాలక్రమంలో అనేక పేరు ప్రఖ్యాతలు సాధిం చుకుందన్నారు. అక్కడ చదివిన విద్యార్థులు దేశ విదేశాల్లో గొప్పగొప్ప సేవలు చేస్తున్నారన్నారు. హైదరా బాద్ సెంట్రల్ యూనివర్సిటీ దేశానికి తలమానికంగా ఉన్న విద్యాస ంస్థల్లో ఒకటిగా ఉన్నదని, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు ఎలాంటి స్వార్థం లేకుండా సమాజ హితం కోసం చేస్తున్న గొప్ప పోరాటం అన్నారు. హైదరాబాద్ నగర భవిష్యత్ కోసం విశ్వవిద్యాలయ భవిష్యత్ కోసం విద్యార్థులు పడు తున్న ఆరా టం చాలా గొప్పదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యూని వర్సిటీ విద్యా ర్థులపై, యూనివర్సిటీ భూములపై రాజకీయం చేస్తున్న దని, వందల బుల్డోజర్లను, హిటాచీ యంత్రాలను పెట్టి అక్కడున్న చెట్లను, జంతువులను, చంపి మరీ వేగ ంగా కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నదని అన్నారు. భూముల కబ్జాకు ఎం దుకు ఆరాటపడుతున్నదో రాష్ట్ర ప్రభుత్వం సమాజానికి చెప్పాలని డిమాండ్ చేశారు.

గద్వాల టౌన్ పోలీస్‌స్టేషన్‌ను పరిశీలించిన ఎస్పీ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



జిల్లా ఎస్పీ టీ. శ్రీనివాసరావు మంగళవారం గద్వాల టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలను, రికార్డులను, సిబ్బంది నిర్వహిస్తున్న విదులను పరిశీలించారు. వారు ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదు దారునితో సిబ్బంది గౌరవంగా మెలగాలని, వచ్చినా ఫిర్యాదుపై తక్షణమే విచారణ చేపట్టి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఎస్ఐకి సూచించారు. నిత్యం ప్రజలతో లైసనింగ్ మెయింటేన్ చేస్తూ నేరాలకు సంబంధించిన ముందస్తు సమాచారం సేకరించాలని అన్నారు. సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. రాత్రి వేళల్లో గస్తీ బీట్ సిబ్బందిని పెంచి పట్టణంలో ఎలాంటి నేరాలు జరగకుండా నిఘా పెంచాలని, పగలు వేళల్లో తిరిగే బ్లూ కోల్ట్స్ సిబ్బంది అలర్ట్‌గా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయా కేసులలో పట్టుబడ్డ వాహనాలు కోర్టు అనుమతి తీసుకొని డిస్పోజల్ చెయాలని ఎస్ఐ కళ్యాణ్ కుమార్‌ను ఆదేశించారు. ఎస్పీ వెంట డీఎస్పీ వై. మోగిలయ్య, సీఐ టీ. శ్రీను తదితరులు ఉన్నారు.

పేదల ఆకలి తీర్చడమే ప్రభుత్వ ధ్యేయం

- నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డి
- సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, అడిషనల్ కలెక్టర్

నవతెలంగాణ - నారాయణపేట

రాష్ట్రంలో పేదల ఆకలి తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని నారాయణపేట శాసన సభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని చౌక ధర దుకాణం నెం. 37లో పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ పథకాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం నాసిరకమైన దొడ్డు బియ్యం ఇవ్వడంతో పేదలు దొడ్డు బియ్యం తినలేక దళారులకు అమ్ముకునే వారని అన్నారు. పేదలకు దొడ్డు బియ్యం ఉపయోగపడటం లేదన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పేదలందరికీ సన్న బియ్యం పంపిణీ చేయాలనే ఉద్దేశంతో మంగళవారం నుంచి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఇదో చారిత్రక పథకమని భవిష్యత్తులో ఏ ప్రభుత్వం వచ్చినా ఈ పథకాన్ని కొనసాగించక తప్పదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సన్న వడ్లు పండించే రైతులకు బోనస్ ఇవ్వడంతో తెలంగాణ రైతులు దేశానికి కాకుండా ప్రపంచంలోని ఇతర దేశాలకు బియ్యం అందించే స్థాయికి ఎదిగారన్నారు. ఈ సందర్భంగా రేషన్ దుకాణం కు వచ్చిన మహిళలను బియ్యం నాణ్యతను పరిశీలించాలని స్వయంగా ఎమ్మెల్యే మహిళలకు బియ్యాన్ని చూయించారు. ఇవే సన్న బియ్యంతో వండిపెడితే మరోసారి వచ్చి మీ అందరితో కలిసి భోజనం చేస్తానని ఎమ్మెల్యే కోరడంతో కార్యక్రమానికి వచ్చిన మహిళలు సంతోషం వ్యక్తం చేస్తూ తప్పకుండా రావాలన్నారు. అడిషనల్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ పేదలకు ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఎన్నో పోషక విలువలు ఉన్న ఈ సన్న బియ్యంను దళారులకు అమ్ము కోకుండా, బియ్యంను ఉపయో గించుకోవాలన్నారు. కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ సైదులు, జిల్లా సివిల్ సప్లై అధికారి బాల్ రాజు, తాసిల్దార్ అమరేంద్ర కృష్ణ , ఏఎంసీ చైర్మన్ శివారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ బోయ శరణప్ప, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్య క్షులు ఎండి సలీం, తాహెర్ హుస్సేన్, ఆర్టీవో బోర్డు మెం బర్ రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లేష్, కోట్ల రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలో నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికా రెడ్డి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2013లో ఆహార భద్రత చట్టాన్ని తెచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. ప్రజా పాలనలో ఎంత ఇబ్బంది ఉన్నా మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్న ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి, విడతల వారీగా నెరవేరుస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి, మాట్లాడుతూ రాష్ట్రంలో తొలిసారిగా సన్న బియ్యం పంపిణీ చేసిన ఏకైక ప్రభు త్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికా రులు డీ ఎస్ ఓ బాలరాజు, డీఎం సైదులు, డీటీ నాగరాజు, భాస్కర్, ఆర్ఐ సుధాకర్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ శ్యాంసుందర్ రెడ్డి , డీలర్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి తిరుపతిరెడ్డి, డీలర్ జనార్ధన్, రాజేశ్వర్ రెడ్డి, రాయుడు, ముకుందా రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్, మండల యూ త్ అధ్యక్షులు కే ఆంజనేయులు, మండల అధ్యక్షులు బీ. వీరన్న, గొల్ల కృష్ణయ్య, జే మల్లయ్య, సత్తన్న, బొంత మొగు లయ్య, రామ కృష్ణారెడ్డి, పి రఘు, ఎల్ రాములు, కురువ దండు రాములు, జీ.గోవర్ధన్, చెన్నయ్య, ట్రైసన్ రఘు, రఘుపతి రెడ్డి, జయ సింహా రెడ్డి, నరహరి, కాంగ్రెస్ కార్యకర్తలు, సీనియర్ నాయకులు,రేషన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- దామర గిద్ద

దామరగిద్దలో నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ కే బాల్ రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ పుట్టి ఈదప్ప, ఖాజామియా, శ్రీనివాస్ పాల్గొన్నారు.



నారాయణపేటలో..



మరికల్‌లో..



దామరగిద్దలో..

సెంట్రల్ యూనివర్సిటీ భూమిని లాక్కొనే నిర్ణయాన్ని..
తక్షణమే వెనక్కి తీసుకోవాలి : బీఆర్ఎస్‌వీ

నవతెలంగాణ - జోగులంబ గద్వాల

ఇందిరమ్మ రాజ్యమా.. కబ్జాదారుల రాజ్యమా... సెంట్రల్ యూనివర్సిటీ భూమిని లాక్కొనే నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకులు కురువపల్లయ్య డిమాండ్ చేశారు. మంగళవారం గద్వాల జిల్లా కేంద్రంలోని పాలమూరు యూనివర్సిటీ పీజీ కేంద్రంలో బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య ఆధ్వర్యంలో విద్యార్థి నాయకులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌వీ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు వేలం వెయ్యడన్ని వ్యతిరేకిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ కీ వ్యతిరేకంగా నిరసనగా ప్రపంచ ప్రఖ్యాత కలిగిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను వేలం వేయడాన్ని వెంటనే రద్దు చేయాలని, విశ్వవిద్యాలయాల భూముల జోలికి వస్తే భారత రాష్ట్ర సమితి విద్యార్థి నాయకులుగా చూస్తూ ఊరుకోమని . ఎక్కడికక్కడే కాంగ్రెస్ మంత్రులను , ఎమ్మెల్యేలను అడ్డుకుంటామని హెచ్చరించారు. నాటి కాంగ్రెస్ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 1970లో ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు నిర్వహించి హైదరాబాదులో సెంట్రల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ యూని వర్సిటీని గ్రీన్ లంగ్స్ ఆఫ్ హైదరాబాద్ అని కూడా పిలుస్తారని పేర్కొన్నారు. ఇలాంటి భూములను బడా వ్యాపారవేత్తలకు కట్టబెట్టడం కోసం రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిస్తున్నారన్నారు. ఇక ముందు ఇలాంటివి కొనసాగనివ్వమని హెచ్చ రించారు. కోర్టు సెలవులను చూసి బుల్డోజర్లతో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోకి చొరబడిన వారిని ఇది ఏమిటని అడిగిన విద్యార్థులపై దాడులు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించడం సరికా దన్నారు. విద్యా ర్థుల పై నాన్ బేలేబుల్ కేసులు పెట్టడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. అరెస్ట్ అయిన విద్యార్థులను వెంటనే విడుదల చేసి హెచ్ సీ యూ భూముల వేలాన్ని నిలిపి వేస్తున్నామని వెంటనే జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని విరమించుకోలేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని విశ్వవిద్యాలయాలలో పెద్ద ఎత్తున భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో నిరసనలు చేపడ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ నాయకులు రాజశేఖర్, మాధవ్, మహేష్, ప్రకాష్, పవన్, రాజు, బలిచక్రవర్తి, ధనరాజ్, అభి, నరేంద్ర, బాలు తదితరులు పాల్గొన్నారు.



ప్రతిఘటన పోరాటాల్లో భాగస్వాములు కావాలి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ. స్కైలాబ్‌బాబు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

నేటి ఆధునిక యుగంలో కూడా గ్రామ సీమల్లో కులవివక్ష అంటరానితనం ప్రత్యక్షంగా, పట్టణాల్లో పరోక్షంగా కొనసాగుతుందని, దీనిని సహించబోమని ఏప్రిల్ నెలలో జరుగు ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు. మంగళవారం అయిజా బ్రైట్ స్టార్ హైస్కూల్ లో నిర్వహించిన కేవీపీఎస్ జోగులాంబ గద్వాల జిల్లా స్థాయి సమావేశం కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ఎ. పరంజ్యోతి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ. స్కైలాబ్ బాబు మాట్లాడుతూ నేటికి దళితులకు గుడి ప్రవేశం లేని గ్రామాలు, బతుకమ్మ ఆడనీయని గ్రామాలు, క్షవరం చేయక పోవడం, దసరా పండుగ సందర్భంగా జమ్మి ఆకు తెంపారని దాడీ, హోటళ్లలో రెండు గ్లాసుల పద్ధతి, పాఠశాలల్లో దళితులు మధ్యాహ్న భోజనం వంట చేస్తే విద్యార్థులు తినకపోవడం రచ్చబండ మీద కూర్చొనియ్యకపోవడం వంటి కులవివక్ష రూపాలు కొనసాగుతున్నాయని చెప్పారు. పట్టణాల్లో దళితులకు ఇల్లు అద్దెకు ఇవ్వడం లేదన్నారు. ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా కేవీపీఎస్ ప్రకటించి పూలే అంబేద్కర్ జనజాతరలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నా మన్నారు. కులవివక్ష అంటరానితనం ఎక్కడ కొనసాగితే అక్కడ ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటం నిర్మించాలన్నారు. కులవివక్ష అంటరానితనం కుల దురహం కారహత్యలు , సాంఘిక బహిష్కరణలు, జోగినీ వ్యవస్థ ఇలాంటి వాటిని పారద్రోలటానికి ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు, రాజ్యాంగ హక్కులు, చట్టాలు అమలు కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. సామాజిక ఉద్యమ ప్రతిఘటన పోరాటాలను సామూహికంగా పౌర సమాజం కూడా బలపరచాలని కోరారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై హైకోర్టు సిట్టింగ్‌జడ్జీతో సమగ్ర న్యాయ విచారణ జరిపించాలని పాస్టర్ కోర్టు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూములను రాష్ట్ర ప్రభుత్వం ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారీలాగా వేలం వేస్తుందన్నారు. ఆ భూముల రక్షణ కోసం పోరా డుతున్న విద్యార్థులను పోలీసుల అక్రమ అరెస్టులు తీవ్ర నిర్బంధం ప్రయో గిస్తున్నారని, దీనిని కేవీపీఎస్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జీ. రాజు మాట్లాడుతూ జిల్లాలో ఇంకా కొన్ని గ్రామాల్లో దేవాలయ ప్రవేశం లేకపోవడం వంటి కులవివక్ష కొనసాగుతుందన్నారు. యువతరం ఇలాంటి సామాజిక రుగ్మతులను పారద్రోలటానికి సంసిద్ధం కావాలన్నారు. కుల దురహంకార హత్యలకు భావితరం బలవుతుందన్నారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కర్రెప్ప, రాష్ట్ర కమిటీ సభ్యులు మారన్న జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ విజయ్ కుమార్, సంజీవ రాజు, యాపదిన్నె సుధాకర్, నాగరాజు, సవరన్న విశ్రాంత పదానోపాధ్యాయులు సూర్యసాగర్, ఎం బుచ్చన్న పాల్గొన్నారు.



గద్వాలలో చారిత్రక కట్టడాలను కాపాడాలి : సీపీఐ

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

గద్వాలలో చారిత్రక కట్టడాలను కాపాడాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గద్వాల ఘనకీర్తిని నేడు కబ్జాలతో కొందరు అప్రతిష్టపాలు చేస్తున్నారన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన గద్వాల మున్సిపాల్ కమిషనర్ ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. మాజీ మున్సిపాల్ చైర్మన్ కట్టడాలు, ఆస్తుల పై సమగ్ర విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కబ్జాలకు పాల్పడుతూ ప్రభుత్వ స్థలాలను బావులను కొల్లగొడుతున్న మాజీ మున్సిపాల్ చైర్మన్ వేణుగోపాల్ పై సమగ్ర విచారణ దర్యాప్తు చేసి నిజమని తేలితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని జిల్లా కలెక్టర్ ని కోరారు. ఎవరైనా ఫేక్ డాక్యుమెంట్స్‌తో కొత్త బావి ఇతర స్థలాల విషయంలో తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తే ఉపేక్షించాలిసిన అవసరం లేదని అన్నారు. రాజులు నిర్మించిన కోట, చారిత్రిక కట్టడా లతో మంచి పేరు గద్వాలకు వచ్చిందని వాటి రక్షణకు పునర్నిర్మాణం కొరకు పురావస్తు శాఖ, ప్రభుత్వం అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. భవిషత్ లో ఎలాంటి సంఘటనలు జరిగితే అధికా రులకు నాయకులకు వ్యతిరే కంగా సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని సీపీఐ నాయకులు హెచ్చరించారు.



ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి డీ. రాము, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రంగన్న, సీపీఐ మండల నాయకులు ఖాసీం, జిల్లా అధ్యక్షులు బీ. పరమేష్, నాయకులు వెంకటన్న, గంగాధర్, కృష్ణ, కిరణ్ కుమార్ తదితులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

గట్టు : మండలంలోని గొర్లఖాన్దొడ్డి గ్రామంలో తిక్క తాత జాతర ఉగాది పర్వదినం పురస్క రించు కొని నిర్వహించిన క్రికెట్ టోర్న మెంట్ ముగింపు కార్యక్రమానికి గట్టు మాజీ జెడ్పీ టీసీ బస్సు శ్యా మల హనుమంత నాయుడు హాజరై విజే తలకు బహుమతులను ప్రదానం చేశారు. అంతకు ముందు బాసు శ్యామలను గ్రామస్తులు పెద్ద ఎత్తున స్వాగతం పలి కారు. ఇలా ంటి క్రీడలు ఉంటే గ్రామాలు ఎంతో ప్రాముఖ్యత ఇస్తుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెంపర్ణికారెడ్డి



నవతెలంగాణ- మరికల్

గ్రామాలను అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యం అని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. మంగళవారం మరికల్ మండల కేంద్రంలోని హరిజనవాడలో ఎమ్మెల్యే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి మాట్లాడుతూ రూ.4,00,000లతో ఎస్సీ కార్పొరేషన్ నిధుల నుంచి పనులు ప్రారంభిస్తున్నామని తెలిపారు. ప్రజా పాలన పేద ప్రజలకు అందుబాటులో ఉండడం తమ పాలనని, ఇచ్చిన హామీలను నిరంతర ప్రక్రియ ద్వారా పనులు చేపడుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో నారా యణపేట జిల్లా మార్కెట్ చైర్మన్ సదాశివారెడ్డి, మరికల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు హరీష్ కుమార్, మండల అధ్యక్షుడు బీ. వీరన్న, హరిజన్ తిరుమ లయ్య, మండల యూత్ అధ్యక్షులు కాటేకొండ ఆంజనేయులు, గొల్ల కృష్ణయ్య, సత్తన్న, జే మల్లయ్య, కళ్ళే నాగరాజు, జి గోవర్ధన్, కురువ దండు రాములు, ఎల్ రాములు,పి రామకృష్ణారెడ్డి, పీ. రఘు, బొంత మొగిలి అన్న, జే శ్రీనివాసులు, కటెప, చెన్నయ్య, సీమ గోపాల్, రాజమణిమ్మ, కాలనీవాసులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవుల శాంతి ర్యాలీ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానస్పద మృతికి నిరసనగా జిల్లా క్రైస్తవ సంఘాలు, పాస్టర్ ప్రవీణ్ అభిమానులు వేలాదిగా తరలివచ్చి మంగళవారం శాంతి యుతంగా భారీ నిరసన ర్యాలీని చేపట్టారు. పాస్టర్ ప్రవీణ్ అనుమానాస్పద మృతిపట్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిజనిజాలు నిగ్గుతేల్చి దోషులను ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని, ఇలాంటి సంఘటనలు భవిష్యత్‌లో మరోసారి జరగకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ర్యాలీలో క్రైస్తవులు పాస్టర్ ప్రవీణ్ మృతిపట్ల ఆయన చేసిన బైబిల్ వాక్యం రూపంలో మతాలతో సంబంధం లేకుండా మనిషిని మనిషిగా గౌరవించాలని, ఆయన ఆధ్యాత్మిక సేవలను కొనియాడుతూ, పాటల రూపంలో బైబిల్ నుంచి వాక్యం రూపంలో నినాదాలతో పాస్టర్ ప్రవీణ్ పగిడాల మృతి పట్ల క్రైస్తవులు తమ మదిలో స్మరించుకుని ఐదు నిమిషాలు మౌనం పాటించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

29 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

- ఎస్ఐ వెంకటేశ్వర్లు



నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలో జలాల్పూర్ గ్రామానికి చెందిన తెలుగు హనుమంతు చుట్టుపక్కల గ్రామాల నుంచి రేషన్ బియ్యం సేకరించి అక్రమంగా ఆటోలో 29 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం ను కర్ణాటక రాష్ట్రానికి తరలిస్తుంటే నమ్మదగిన సమాచారంతో జలాల్పూర్ బస్టాండ్ దగ్గర టాస్క్ ఫోర్స్ పోలీసులు, నారాయణపేట పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి పట్టుకొని పేట పోలీస్ స్టేషన్ కు తరలించి డీటీ కాళప్పచే పంచనామ అనంతరం తెలుగు హనుమంతు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని నారాయణపేట ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. నారాయణపేట పోలీస్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా పీడీఎస్ బియ్యంను తరలిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.